RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 208 పేజీలు - 08 బుధవారం 24 జూన్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోదీ భేటీ

- క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణపై చర్చ?



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 23:** కేంద్ర మంత్రివర్గ పునర్వ్య వస్థీకరణపై జోరుగా చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మిగతా2లో...

## ఘనంగా పద్మపురస్కారాల ప్రదానం

- పద్మభూషణ్ అందుకున్న నటుడు మమ్ముట్టి
- పద్మశ్రీలు అందుకున్న మురళీమోహన్, రాజేంద్రప్రసాద్
- కార్యక్రమంలో ప్రధాని మోడీ తదితరుల హాజరు



2లో

## రేవంత్ కోరారు.. కేంద్రమంత్రులను కలిసాం

- ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 23:** ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, మంగళశారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో రేవంత్

మిగతా2లో...

## హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్

కేంద్రమంత్రులతో సిఎం రేవంత్ చర్చలు ఫలప్రదం

ఖట్టర్ నివాసంలో కిషన్ రెడ్డితో కలసి భేటీ

మెట్రో రైలుపై చర్చల్లో కీలక పురోగతి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 23:** హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంతమయ్యాయి. మిగతా2లో...



## కేంద్రమంత్రి రామ్మోహన్‌తో రాష్ట్ర మంత్రుల భేటీ

- గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంపై తుమ్మల విజ్ఞప్తి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 23:** కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని తెలంగాణ మంత్రులు తుమ్మల, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టాలని

మిగతా2లో...

## కుంభకోణాల గనిగా సింగరేణి

- ప్రభుత్వ విధానాలతో సింగరేణి పూర్తిగా నిర్వీర్యం
- మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు



**తొలి అక్షరం/భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 23 :** కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చిందని మాజీ మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో సింగరేణి పూర్తిగా నిర్వీర్యం అవుతోందని, 137 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలోనే ఎన్నడూ లేనంతగా ప్రస్తుతం అత్యంత దయనీయ స్థితికి చేరుకుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెం పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. ఓపెన్ కాస్ట్ ఓబీ టెండర్లలో భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని మండిపడ్డారు. సైట్ విజిట్ పేరుతో సరికొత్త నాటకానికి తెరలేపి, ఓబీ టెండర్లలో పెద్ద ఎత్తున గోల్‌మాల్‌కు పాల్పడ్డారని ఆరోపించారు.

ఈ మొత్తం వ్యవహారంలో ఉప ముఖ్య మంత్రి, భట్టి విక్రమార్క పాత్ర అత్యంత కీలక మని, ఆయన పర్యవేక్షణలోనే ఈ అక్రమాలు సాగాయని హరీశ్ రావు స్పష్టం చేశారు.

మిగతా2లో...



## పాఠశాలలు, అంగన్‌వాడీలకు నిరంతర నీటి సరఫరా

స్వచ్ఛ భారత్ మిషలన్ లక్ష్యాలపై కీలక సూచనలు

అధికారలుతో అభివృద్ధి, సంక్షేమాలపై మంత్రి సీతక్క సమీక్ష

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 23:** పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు నిరంతర నీటి సరఫరా ఉండాలని మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాల సాధనపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాకాలంలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులకు సూచనలు చేశారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలపై మంత్రి సీతక్క రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు, జడ్పీ సీఈవోలు, డీఆర్‌డీఓలు, డీపీఓలతో మంత్రి సమావేశమయ్యారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పురోగతిపై మిగతా2లో...

## ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి..

● దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలి ● తెలంగాణకు తక్షణమే డీఏపీ, యూరియా సరఫరా చేయాలి ● పప్పధాన్యాలు, నూనెగింజల కొనుగోలుపై 25 శాతం పరిమితి ఎత్తివేయాలి ● మొక్కజొన్న, జొన్నలను కేంద్రం ఎంస్‌పిపై కొనుగోలు చేయాలి ● తెలంగాణ రైతాంగ ప్రయోజనాల కోసం కేంద్రానికి వినతులు ● కేంద్ర మంత్రులను కలిసిన తుమ్మల, ఉత్తమ్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 23:** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, రైతాంగ ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, మిగతా2లో...

## నీట్‌తో విద్యార్థుల్లో గందరగోళం

● హిందీ మనకు అసవరం లేదు ● తమిళం, ఇంగ్లీస్ సరిపోతుంది ● కుటుంబ పార్టీలకు తాము వ్యతిరేకం ● ప్రజలంతా తమ కుటుంబమనే భావనతో పాలన ● ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఇక్కడికి వచ్చా ● ప్రజల సంపూర్ణ మద్దతుతో అధికారం చేపట్టాం ● కరూర్ తొక్కిసలాట ఘటన మరచిపోలేని విషాదం ● అసెంబ్లీలో సిఎం విజయ్ కీలక ప్రసంగం



**తొలి అక్షరం/చెన్నై,జూన్ 23:** తమిళనాడు విద్యార్థు ల్లో నీట్ అసమానతల్ని సృష్టిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ అన్నారు. అసమానతలకు కారణమైన నీట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా హిందీ మిగతా2లో...

## కాంగ్రెస్ అవినీతిపై పోరాటం చేస్తాం

● హైదరాబాద్ మెట్రో ట్రైన్ పేరుతో ● రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి డ్రామాలు? ● రూ.30 వేల కోట్ల మెట్రో రైల్ ● ఆస్తులపై సీఎం కన్ను : కేటీఆర్



**తొలి అక్షరం/మియాపూర్,జూన్ 23:** కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిపై పోరాటం చేస్తామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం మియాపూర్‌లోని నేరన్ గార్డెన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైల్ పేరుతో రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.30 వేల కోట్ల మెట్రో రైల్ ఆస్తులపై రేవంత్ రెడ్డి కన్ను పడిందన్నారు. బీఆర్‌ఎస్ తరపున కార్యకర్తల మిగతా2లో...

# హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్-2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగిపోయాయి. మంగళవారం ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్, జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సమీకరణ, కేంద్ర-రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు. మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థను కన్‌స్టలెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వనుంది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ రుణ సేకరణపై రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది. ఫేజ్-2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది? నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి? అనే అంశాలపై నివేదిక అందిస్తుంది. ఈ కన్‌స్టలెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేంద్రప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్ లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల పక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ఆమోదం లభించడం సులభతరం కానుంది. ఇది హైదరాబాద్ నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చడమే కాక, భవిష్యత్తు ప్రజా రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవనుంది. కేంద్రమంత్రి ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో.. హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. మెట్రో ప్రాజెక్టుకు అప్పులు, రెండో ఫేజ్‌కు అనుమతులు, నిధులు కావాలని సీఎం రేవంత్ కోరినట్లు సమాచారం. సమావేశంలో సీఎస్ రామకృష్ణ రావు, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. రెండు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే ఉన్నారు. కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలతో బిజీబిజీగా గడుపు తున్నారు. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిశారు. అలాగే, తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. మధ్యాహ్నం 1 గంటకు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద జోషిని ఇరువురు మంత్రులు కలవనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని కోరనున్నారు. అనంతరం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై.. యూరియా సరఫరా పెంచాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేయనున్నారు.

# కుంభకోణాల గనిగా సింగరేణి

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం సింగరేణిలో సుమారు 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైపోవడంపై తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోందని హరీశ్ రావు పేర్కొన్నారు. అంత పెద్ద మొత్తంలో మాయమైన బొగ్గు ఎక్కడ ఉందో యాజమాన్యం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దాదాపు రూ.1600 కోట్ల విలువైన బొగ్గును మాయం చేసి, దానికి పన్నులు ఎలా చెల్లించారో లెక్కలు తేలాల్సి ఉందన్నారు.

అసలు తవ్వని బొగ్గుకు పన్నులు కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఏ ప్రాతిపదికన డీఎంఎఫ్‌టీ నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఒకప్పుడు లాభాల బాటలో పయనిస్తూ, కార్మికులకు అండగా నిలిచిన సింగరేణిని.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాల గనిగా మార్చేసిందని హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ అక్రమాల వెనుక అధికార పక్షానికి చెందిన పెద్దల హస్తం ఉందన్న ఆయన.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువులకు చెందిన శోధ కంపెనీ సైతం ఈ ఓబీ అక్రమాల్లో భాగస్వామిగా మారిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. సంస్థను లాభాల బాటలో నడిపించాల్సింది పోయి, సింగరేణి థర్మల్ ప్రాజెక్టును కూడా క్రమంగా నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాఠశాలలు, అంగన్‌వాడీలకు నిరంతర నీటి సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల వారీగా సమీక్ష చేశారు. ఉపాధి హామీ పథకం అమలు, కూలీలకు పనిదినాల కల్పన, పెండింగ్ మెటీరియల్ బిల్లుల చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించారు. అంగన్‌వాడీ భవనాలు, మహిళా శక్తి భవనాలు, జీపీ కార్యాలయాల నిర్మాణాలపై సమీక్షించారు. జల సంరక్షణ పనులు, చెక్‌డ్యాంల నిర్మాణాలపై అధికారులతో మంత్రి చర్చలు జరిపారు. ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన(పీఎమ్‌కేఎస్‌వై) పనుల అమలుపై మంత్రి సమీక్ష జరిపారు. గ్రామపంచాయతీల పనితీరు, గ్రామ కార్యదర్శుల హాజరుపై సీతక్క ఆరా తీశారు. పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటి పన్నుల వసూళ్ల పురోగతిపై చర్చించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులపైనా సమీక్ష చేశారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, మరమ్మతులపై పీఆర్ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేశారు. మహిళా సంఘాల బలోపేతం, బ్యాంక్ లింకేజీల పెంపుపై సెర్ప్‌తో చర్చించారు. మహిళల జీవనోపాధి అవకాశాల విస్తరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ప్రతి పథకం అమలు కావాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ తెలంగాణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అలాగే, గ్రామ స్థాయిలో భూగర్భ జలాలు పెంచే విధంగా 'జలసిరి' పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

## - ఉచిత బీమా పథకం ప్రారభించనున్న సిఎం



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 23 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత జీవిత బీమా పథకాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ పథకం కింద అర్హులైన ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.1.20 కోట్ల వరకు ఉచిత జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు. సహజ మరణం, ప్రమాద మరణం వంటి సందర్భాల్లో బీమా ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

# ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి..

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, రైతుల ప్రయోజనాల పరిరక్షణ, దేశీయ వంటనూనెల ఉత్పత్తి పెంపుపై విస్తృతంగా చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ లక్ష్యాలను అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల వివరించారు.

రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరించగా, 70 వేల మందికిపైగా రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. రాబోయే మూడేళ్లలో ఈ విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భారత్ ప్రస్తుతం వంటనూనెల అవసరాల్లో దాదాపు 60 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన ఔఓఇక్ష-క్షఖ కార్యక్రమం దేశ ఆర్థిక వ్యవస్థకు, రైతాంగానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. అయితే ఇటీవల క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 44 శాతం నుంచి 16 శాతానికి తగ్గించడం వల్ల దేశీయ ఆయిల్ పామ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దిగుమతి సుంకం తగ్గింపుతో విదేశాల నుంచి చౌక ధరలకు పామాయిల్ దిగుమతులు పెరిగి దేశీయ మార్కెట్లో ధరలు పడిపోతున్నాయని, దీనివల్ల ఆయిల్ పామ్ రైతులు ఉత్పత్తి చేస్తున్న ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లకు గిట్టుబాటు ధర లభించడం లేదని వివరించారు. దీర్ఘకాలిక పంట అయిన ఆయిల్ పామ్ సాగుకు రైతులు భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో ధరల అనిశ్చితి రైతుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. దిగుమతి సుంకాన్ని తిరిగి 44 శాతానికి పెంచడం ద్వారా దేశీయ ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన ఆత్మనిర్భర్ భారత్, ఎడిబుల్ ఆయిల్ స్వయం సమృద్ధి లక్ష్యాలు కూడా సాధ్యమవుతాయని మంత్రులు పేర్కొన్నారు. అలాగే ఆయిల్ పామ్ రైతులకు కనీస గ్యారంటీ ధర విధానాన్ని అమలు చేసే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలించాలని కోరారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆయిల్ పామ్ రైతుల భవిష్యత్తు దృష్ట్యా దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించి రైతులకు భరోసా కల్పించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని మంత్రులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు.

# కేంద్రమంత్రి రామ్మోహన్‌తో రాష్ట్ర మంత్రుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన వెంటనే స్పందించి.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరఫున ఫీజిబులిటీ సర్వే చేసినందుకు రామ్మోహన్ నాయుడికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఫీజిబులిటీ సర్వేలో ప్రతిపాదిత స్థలం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిపాదన చేసినట్లు చెప్పారు. అక్కడ త్వరగా ఫీజిబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోదీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి భవన్‌లో కలుసుకున్నారు. ఈ భేటీకి సంబంధించిన చిత్రాలను రాష్ట్రపతి కార్యాలయం ఎక్స్ వేదికగా పంచుకుంది. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగవచ్చన్న ఊహాగానాలు దేశ రాజధానిలో ఊపందుకున్న వేళ ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది.కాగా, మంగళవారం ఉదయం కేరళకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు జార్జి కురియన్ కేంద్ర మంత్రివర్గానికి రాజీనామా చేశారు. ఆయన రాజ్యసభ పదవీకాలం ముగిసిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. 65 ఏండ్ల కురియన్ కేంద్ర మైనారిటీ వ్యవహారాలు, మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖల సహాయ మంత్రిగా ఉన్నారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ముర్ము ఆమోదించారు. జూన్ 21న రాజ్యసభ సభ్యత్వ పదవీకాలం పూర్తయిన కురియన్‌ను తిరిగి రాజ్యసభకు నామినేట్ చేయకూడదని బీజేపీ నిర్ణయించింది.

# ఘనంగా పద్మపురస్కారాల ప్రదానం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 23:** రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు ఈ గౌరవాలను అందుకున్నారు. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించింది. అలాగే ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు ప్రదానం చేశారు. తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. క్రికెటర్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి అందజేశారు. ప్రఖ్యాత మలయాళ పాత్రికేయుడు పి. నారాయణన్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కేటీ థామస్ పద్మవిభూషణ్ అందుకోగా.. సినీ రంగ ప్రముఖులు మమ్ముట్టి, అల్కా యాగ్నిక్‌తో పాటు ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు పద్మ భూషణ్ పురస్కారాలను అందుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి నేడు పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నవారిలో సినీ నటులు మాగంటి మురళీ మోహన్, రాజేంద్రప్రసాద్ ఉన్నారు. అలాగే, వీరితో పాటు సినీనటుడు మాధవన్, క్రికెటర్ రోహిత్ శర్మ, పలు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ పురస్కారాలను అందుకున్నారు. దేశంలోని పలు రంగాల్లో విశేష సేవలందించిన వారికి భారత గణతంత్ర దినోత్సవం వేళ కేంద్రం మొత్తం 131 మందికి పద్మ పురస్కారాలకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. తొలి విడతలో 66 మందికి అందజేయగా.. మిగతా వారికి మంగళవారం ప్రదానం చేశారు. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, గజేంద్రసింగ్ షెకావత్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌తో విద్యార్థుల్లో గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

వివాదం, నీట్, కరూర్ తొక్కిసలాట ఘటన వంటి పలు అంశాలను ప్రస్తావించిన విజయ్ విమర్శకులకు గట్టిగా బదులిచ్చారు. ఈ మేరకు అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందీ భాషనూ వ్యతిరేకించారు. తమిళం, ఇంగ్లీష్‌లతో కూడిన ద్విభాషా విధానానికే తాము కట్టుబడి ఉంటామన్నారు. నీట్ వల్ల సామాజిక అసమానతలు పెరుగు తున్నాయని సీఎం విజయ్ చెప్పుకొచ్చారు. విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి తెస్తున్న ఈ పరీక్షను రద్దుచేసి, ఇంటర్ మార్కుల ఆధారంగా వైద్య సీట్లను కేటాయించాలని తమిళనాడు చాలా కాలంగా కోరుతోందని ఆయన గుర్తుచేశారు. హిందీ భాషపైనా స్పందిస్తూ.. తమిళం రాష్ట్ర భాషగా, ఇంగ్లీష్ అంతర్జాతీయ భాషగా సరిపోతాయని తన వైఖరిని స్పష్టం చేశారు. మూడో భాషను బలవంతంగా రుద్దాల్సిన అవసరం లేదని, రెండు భాషల విధానమే కొనసాగుతుందని తేల్చి చెప్పారు. తమ పార్టీని విమర్శించే వారికి ఈ సందర్భంగా గట్టిగా సమాధాన మిచ్చారు సీఎం విజయ్. ప్రజల మద్దతుతోనే తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధికారంలోకి వచ్చిందన్న ఆయన.. దీని వెనుక ఎన్నో కుట్రలు, సవాళ్లను ఎదుర్కొన్నామన్నారు. 'జనం గుండెల్లో స్థానం సంపాదించడం అంత సులువు కాదు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే ఇక్కడకు వచ్చాం. అయినప్పటికీ కొందరు 'నటుడి పార్టీ' అనే విమర్శలు గుప్పిస్తున్నారు. వాటన్నింటినీ మేం పట్టించుకోం. మా రాజకీయాలు పారదర్శకంగా ఉంటాయని విజయ్ చెప్పుకొచ్చారు. అలాగే కుటుంబ రాజకీయాలపై ఆయన మాట్లాడుతూ.. 'మా రాజకీయాలు ఒక్క కుటుంబం కోసమే కాదు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం మాదే. అదే మా పాలన.. అదే మా లక్ష్యం' అని స్పష్టం చేశారు. ఎన్నో సవాళ్లను దాటి తాము అధికారంలోకి వచ్చామని, నటుడి పార్టీ అని తమను ఎంతోమంది ఎగతాళి చేశారని గుర్తుచేసుకున్నారు.

మాకు ఈ అధికారం అంత సులువుగా వచ్చింది కాదు. తమిళనాడు ప్రజల హృదయాలను గెలుచుకునేందుకు నేను, నా పార్టీ ఎన్నో కుట్రలు, సవాళ్ల ను అధిగమించాల్సి వచ్చింది. మాది యాక్టర్ పార్టీ అని, నేను సినిమా షూటింగ్ నుంచి నేరుగా సీఎం కుర్చీలో కూర్చున్నానని చాలా మంది గేలి చేశారు. అలాంటి విమర్శలు నేను పట్టించుకోను. సాధారణంగా చాలా మంది రాజకీయ పార్టీ పెట్టి ప్రజల్లోకి వెళ్తారు. కానీ, నేను ప్రజల్లోకి వెళ్లిన తర్వాత పార్టీ పెట్టి ఎన్నికల్లో పోటీ చేశా. నాపై నమ్మకం ఉంచి ప్రజలు గెలిపించారని విజయ్ అన్నారు.

# కాంగ్రెస్ అవినీతిపై పోరాటం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కష్టంతో గెలిచిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ తన స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లోకి మారారని ఆరోపించారు. ఆయననే గతంలో పదేండ్ల బీఆర్ఎస్ కాలంలో ఒక్క శేరిలింగంపల్లికి రూ.9,500 కోట్లతో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులతో ఒక ప్రగతి నివేదికను విడుదల చేసిన విషయాన్ని గుర్తుచేశారు.మరి ఈ రెండేండ్లలో ఎన్ని డబ్బులు నియోజకవర్గానికి తెచ్చారో గాంధీ చెప్పాలని డిమాండ్ చేశారు. ?అబద్ధపు హామీలతో రేవంత్ రెడ్డి గద్దెనెక్కాడని ఆరోపించారు. తులం బంగారం, మహిళలకు రూ.2500 ఇవన్నీ ఎక్కడా అని ప్రశ్నించారు. కేసీఆర్ మళ్ళీ ఎప్పుడు అధికారంలోకి వస్తారా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ హైడ్రా పేరుతో ఆరచకాలు సృష్టిస్తోందన్నారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ పైన కార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేక్, జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్ కోరారు.. కేంద్రమంత్రులను కలిసాం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశమయ్యారు. ప్రధానంగా హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణపైనే చర్చ జరిగింది. రేవంత్‌తో కలిసి కేంద్ర మంత్రులను కలవడంపై కిషన్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు.'కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండుసార్లు నాకు లేఖ రాశారు. 22వ తేదీన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో, 23వ తేదీన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్‌తో సమావేశం ఏర్పాటు చేయించాను. మెట్రో రైల్ విస్తరణపై సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్ మంత్రిగా ఉన్న నేను రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎల్లవేళలా పనిచేస్తా' అని ఎక్స్‌లో కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# బంజారాల ఉద్యమా ముద్దు బిడ్డ సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ జన్మదిన వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు**

**పాల్గొన్న గిరిజన నాయకులు**



**తొలి అక్షరం/కొత్తగూడెం జూన్ 23:** గిరిజన ఉద్యమాల నిలువెత్తు నిదర్శనం సంజీవ్ నాయక్ గారు తండాల పంచాయితీ సాధకులు పోడు భూముల పోరాట యోధుడు ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల ఆపద్బాంధవుడు గిరిజన జాతి శ్రేయస్సు కోసం అనునిత్యం అహర్నిశలు పోరాడి జాతి కోసం ఎంతో త్యాగం చేసిన ఘనత సంజీవ్ నాయక్ గారిది ఏజెన్సీ చట్టాల పై చైతన్యం చేస్తూ గిరిజన హక్కుల కోసం అహర్నిశలు ఉద్యమాలు చేస్తూ జాతి ఆపదలో సింహభాగమై సింహ భాగమై నిలబడి నిలబడి జాతి కోసం జాతి కోసం 30 సంవత్సరాల తన జీవిత సమయాన్ని జాతి కోసం జాతి కోసం అంకితం చేసిన నిజమైన నికార్సైన గిరిజన జాతి జాతి గుండెచప్పుడు సంజీవ నాయక్ అనే ప్రముఖులు కొని ఆడారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఇన్చార్జర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ముందుకు సాగింది ఈ జేఏసీ వైస్ ఛైర్మెన్ బానోత్ వీరు నాయక్ పాల్గొన్నారు,

సేవాలాల్ సేన జిల్లా ఇన్చార్జి చందర్ నాయక్ జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్ . సేవలాల్సేన ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్, సేవాలాల్ సేన యువకులు, ధరావత్ కాన్సిరాం నాయక్, ఉద్యోగ సేన రాష్ట్ర అధ్యక్షులు భూక్య బాబూలాల్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ నాయక్, టీఎస్ టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మోహన్ రాథోడ్ నాయక్, రైతు సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ కృష్ణ నాయక్, సోషల్ మీడియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, సేవలల్ మహిళా సేన జిల్లా అధ్యక్షులు, రుక్మిణి భాయ్, ప్రధాన కార్యదర్శి బట్టు మంజుల బయి, జిల్లా కార్యదర్శి భాయి,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ నాయక్, బర్మవత్ హర్యానాయక్ , సేవాలాల్ మీడియా కార్యదర్శి నరేష్ నాయక్, మురళి నాయక్, సేవాలాల్ నాయక్, రాందాస్ నాయక్, శ్రీనివాస్ నాయక్ , రాంబాబు నాయక్, లాలు నాయక్, భీమా నాయక్, వాళ్లే నాయక్, సురేష్ నాయక్, మోహన్ నాయక్, వీరన్న నాయక్, వాసు నాయక్ , రాఖీ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీ పెద్దవంగరలో పిజి సిఆర్‌టీ పోస్టులు ఖాళీలు

**● దరఖాస్తులు చేసుకోవాలి : ఎంఈఓ బుధారపు శ్రీనివాస్**



**పెద్దవంగర జూన్ 23 తొలి అక్షరం:** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం కేజీబీవి లో ఖాళీగా ఉన్న పీజీసీఆర్‌టీ గెస్ట్ పి జి సి ఆర్ టీ పోస్ట్ ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ తెలిపారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జూయాలజీ, ఇంగ్లిష్, తెలుగు సబ్జెక్టుల్లో ఖాళీలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీ, బీఈడీ, టెట్ అర్హతలు కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కేజీబీవీ పాఠశాలలో తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.పోస్టులకు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు, ఎంపిక విధానం తదితర సమాచారం కోసం కేజీబీవీ పాఠశాలను సంప్రదించాలని ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ కోరారు.

# ఆర్థిక సహాయం అందించిన కందిమల్ల



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 23:**రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలోసోమవారం రోజు సాయంత్రం రోడ్డు ప్రమాదం లో మరణించిన కన్నెబోయిన.కృష్ణయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబసభ్యులను ఓదార్చి రూ 10.000 ఆర్థిక సహాయం చేసినగ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సీతరాంపురం పంచాయతీ నిధుల స్వాహా.. రంగంలోకి డీఎల్‌పీఓ! రికార్డులు స్వాధీనం!

**పనులు చేయకుండానే రూ.4.17 లక్షల నిధుల దుర్వినియోగంపై విచారణ**

**జిల్లా కలెక్టర్‌కు మాజీ సర్పంచ్ బొడ్గం సోమేశ్వరి చంద్రారెడ్డి ఫిర్యాదుతో కదలిన యంత్రాంగం**

**గ్రామంలో పర్యటించి ఎంబీ రికార్డులను సీజ్ చేసిన తొర్రూర్ డీఎల్‌పీఓ ఆర్. పుల్లారావు**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూన్ 23:** నెల్లికుదురు మండల పరిధిలోని సీతరాంపురం గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగం కలకలం రేపింది. గ్రామంలో ఎలాంటి పనులు చేపట్టకుండానే రూ. 4.17 లక్షల గ్రామ పంచాయతీ నిధులను కాజేశారని, నిధులు దుర్వినియోగం అయ్యాయంటూ ఆ గ్రామ మాజీ సర్పంచ్ బొడ్గం సోమేశ్వరి చంద్రారెడ్డి ఇటీవల జిల్లా గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు.మాజీ సర్పంచ్ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం తొర్రూర్ డీఎల్‌పీఓ (డివిజనల్ పంచాయతీ అధికారి) ఆర్. పుల్లారావు సీతరాంపురం గ్రామంలో ఆకస్మికంగా పర్యటించి సుదీర్ఘ విచారణ జరిపారు. నిధుల విడుదలకు సంబంధించిన ఎంబీ (మెజర్మెంట్ బుక్) రికార్డులను, ఇతర కీలక పత్రాలను ఆయన స్వయంగా పరిశీలించి, అనంతరం వాటిని స్వాధీనపరుచుకున్నారు.ఈ సందర్భంగా డీఎల్‌పీఓ ఆర్. పుల్లారావు మాట్లాడుతూ:లి "గ్రామంలో వివాదానికి కారణమైన, నిధుల డ్రాకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను, ఎంబీలను ప్రస్తుతం స్వాధీనం చేసుకున్నాం. నిధుల వినియోగంపై క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి పరిశీలన, విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులైన ఏసీఎల్‌బీ (అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్) కి సమర్పిస్తాం. తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి."ఈ విచారణాలో డీఎల్‌పీఓ వెంట ప్రస్తుత సర్పంచ్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు పరమేష్, మద్ది వినోద్, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల పోరాటంతో అంబుజా ఫ్యాక్టరీనీ రద్దు చేశారు

**- మాజీ శాసనసభ్యులు చిరుమర్తి**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 23:** రామన్నపేట మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామన్నపేట ప్రాంతంలో ఆదాని గ్రూప్ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పడాన్ని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు కంపెనీని నెలకొల్పోవద్దని అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో మెమోరండం ఇవ్వడం జరిగింది పబ్లిక్ ఇయర్ రింగ్ రోజు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అయినా తనను కూడా చాలా ఇబ్బందులకు గురిచేసి అరెస్టు చేయడం జరిగింది అయినా మా పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి వ్యతిరేకించడం జరిగింది ఈ ప్రాంతంలోని అన్ని రాజకీయ పార్టీలు వారు అన్ని కుల సంఘాలు యువజన సంఘాలు మేధావులు వివిధ వర్గాల వారు పట్టణ ప్రజలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం తీసుకొచ్చి ఈ ప్రాంతంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల ఈ ప్రాంతం పూర్తిగా కాలుష్య మహమ్మారితో నిండిపోతుందని గాలి నీరు కలుషితమై ప్రజల జీవన ప్రమాణాలకు ప్రమాదము అయ్యే అవకాశం ఉందని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి ఈ కంపెనీని ఇక్కడ ఏర్పాటు చేయకుండా అడ్డుకోవడం జరిగింది సంవత్సరం క్రితమే ఆదాని కంపెనీ వారు ఇక్కడ సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తలేమని తెలపడం జరిగింది కానీ అధికార పార్టీ వారు కలెక్టర్ ఆఫీస్ లో సమావేశం నిర్వహించి ఈ కంపెనీని మేమే అడ్డుకున్నామని గొప్పలు చెప్పుకుంటూ పాలాభిషేకాలు స్వీట్ల పంపిణీ చేసుకోవడం విడ్డూరంగా ఉందని తెలియజేయడం జరిగింది ప్రజా సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇంకా ధాన్యం రాశులు కొన్ని గ్రామాలలో కుప్పలు కుప్పలుగా ఉండడం జరిగింది రైతులను నానారకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు రైతుబంధు ఇవ్వరు రైతు బీమా లేదు యూరియా దొరకట్లేదు నకిలీ విత్తనాలు అన్ని రకాలుగా రైతులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు పున్న వెంకటేశం ఎండి ఆమీర్ జిల్లా నాయకులు బద్దుల రమేష్ ఎస్.కె చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బొడ్డు అలయ్య ఎండి అజాజ్ ఖాన్ జాల అమరేందర్ రెడ్డి చిన్నపాక రమేష్ చెరుకు ఉపేందర్ ఎండి మోసబ్ బాసాని రాజు ఎండి ఆరిఫ్ అంతటి మల్లేశం తదితరులు పాల్గొనడం జరిగింది

# పల్లె దావకానకు ప్రహరీ ఎక్కడ?



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 23:** రామన్నపేట మండలం కక్కిరేణిలోని పల్లె దవాఖానకు ప్రహరీ గోడ నిర్మించక అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వైద్య సిబ్బంది వచ్చేసరికి నిత్యం మందు బాటిళ్లు కనిపిస్తున్నాయని, జంతువులు వస్తున్నాయని తెలిపారు. మిగిలిన కొద్దిపాటి నిర్మాణానికి నిధులు కేటాయించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదంటున్నారు. సంబంధిత శాఖల వారికి చెప్పినా ప్రయోజనం లేదని గ్రామానికి చెందిన వేముల సైదులు తెలిపారు.



# ఛలో కొడంగల్ ర్యాలీని విజయవంతం చేయాలి

**- నెక్కొండ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి**



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నుండి తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ నెల 28న నిర్వహించనున్న "చలో కొడంగల్" భారీ ర్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నెక్కొండ మండల అధ్యక్షుడు కొత్త సంపత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 11 గంటలకు చేవెళ్ల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి కొడంగల్ వరకు ఈ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నిజమైన ఉద్యమకారుల వివరాలను ప్రభుత్వం త్వరితగతిన గుర్తించి నివేదికను అందించాలని ఆయన కోరారు. ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. నెక్కొండ మండలంలోని ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాదాసు యాకయ్య, అల్లి యాదగిరి, పరకాల బిక్షపతి, కొమ్ముల కందిక వెంకన్న తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

# చేయూత అందించిన చాంద్



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 23:**తేదీ 23/6 /2026 రోజున రామన్నపేట పట్టణానికి చెందిన యువకుడు మహమ్మద్ యాకూబ్ షరీఫ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు తన వంతు సహాయం టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, టఫ్ ఉద్యమ నేత, హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ వారి కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం అరకింటల్ బియ్యం, రూ 2000/బి రూపాయలు నగదు అందజేశారు ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆర్థికంగాఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి ఎండి అమేర్ ,ఎండి ముషబ్ , ఎండి గౌస్ ఎండి సల్మాన్ దండిగ మని తదితరులు పాల్గొన్నారు

# చెక్కులు అందజేత

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 23:** ధర్మారెడ్డి-పిల్లాయిపల్లి కాల్వ సంబంధిత భూసేకరణ విషయంలో నష్టపరిహారం చెక్కులను రైతులకు జిల్లా డిప్యూటీ కలెక్టర్ జగన్నాథరావు పంపిణీ చేశారు. రామన్నపేట మండలంలో వెల్లంకి, రామన్నపేట కొమ్మాయిగూడెం, చౌటుప్పల్ మండలం లింగోజీగూడెం, పోచంపల్లిలో జిబ్లక్ పల్లి, హైదర్ గూడా రైతులకు ఇప్పటికీ రూ. 1.59 కోట్ల విలువైన చెక్కులు అందజేశామని తెలిపారు. సంబంధిత శాఖల సీనియర్ అసిస్టెంట్ సుగుణ, ఏ ఈ తరుణ్ తేజ, జి పి ఓ బిక్షపతి, డి ఎల్ ఎస్ తులసి, సోని ఉన్నారు.



# భార్యను కోల్పోయి ఒంటరైన వృద్ధుడికి చేయూత... మానవత్వం చాటుకున్న సమ్మన్న!

**● అంతిమ శ్వాస వరకు తోడుంటానన్న భార్య అనంత లోకాలకు... కన్నీటి సముద్రంలో మునిగిన వృద్ధుడు వెంకటయ్య! ● కూడు లేక, తోడు లేక అల్లాడుతున్న వృద్ధుడి గుండె కోత... జమలాపురం గ్రామంలో కదిలించే విషాదం! ● ఆపదలో ఉన్న గుండెకు ఆసరాగా నిలిచిన సమ్మిగౌడ్ ఫౌండేషన్... నిత్యవసరాలు అందించి మానవత్వం చాటుకున్న సమ్మన్న!**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జూన్ 23:** రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు వారివి. వయసు ఉడిగినా, కాయం సహకరించకపోయినా ఒకరినొకరు చూసుకుంటూ, ఒకరి కంటి నీరు ఒకరు తుడుచుకుంటూ కాలం వెల్లదీస్తున్న వృద్ధ దంపతుల కథ అది. కేసముద్రం మండలంలోని జమలాపురం గ్రామానికి చెందిన బచ్చాల వెంకటయ్య, సుశీల దంపతులు ఎంతో పేదరికంలో ఉన్నప్పటికీ, ఒకరికొకరు కొండంత అండగా జీవనం సాగించారు. కూలీ పనులు చేసుకుంటూ వచ్చిన కొద్దిపాటి ఆదాయంతో ఆకలిని గెలుస్తూ, ప్రేమతో సంసారాన్ని ఈదుకుంటూ వచ్చారు. వృద్ధాప్యంలో ఒకరి చేతిని ఒకరు పట్టుకుని, చివరి శ్వాస వరకు తోడుగా నడవాలని ఆశపడ్డారు.కానీ, కాలం ఆ వృద్ధుడిపై కనుచూపు మేర కరుణ చూపలేదు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ బచ్చాల సుశీల మృతి చెందారు. జీవితాంతం తనకు నీడగా ఉంటుందని నమ్మిన భార్య శాశ్వతంగా దూరమవడంతో, ఆ వృద్ధుడి గుండె పగిలింది. ఎప్పుడూ ఇద్దరి నవ్వులతో కళకళలాడే ఆ చిన్న ఇల్లు.. నేడు ఆమె జ్ఞాపకాలతో, వెంకటయ్య కన్నీటి రోదనలతో నిశ్శబ్దంగా మారిపోయింది. ఒక నాడు కష్టసుఖాలు పంచుకున్న ఆ నాలుగు గోడల మధ్య, నేడు ఒంటరితనంతో, ఆకలితో, భార్య లేని శూన్యంతో ఆయన అల్లాడిపోతున్నారు. చేతిలో చిల్లిగవ్వ లేక, కడుపు నిండా అన్నం పెట్టే దిక్కు లేక, గుండె నిండా దుఃఖాన్ని నింపుకుని వెంకటయ్య పడుతున్న నరకయాతన చూసి స్థానికుల కళ్ళు చెమర్చాయి.ఈ హృదయ విదారకమైన వార్త సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రజా హృదయ నేత చిలువేరు సమ్మిగౌడ్ దృష్టికి చేరింది. వృద్ధుడి కన్నీటి గాథ వినగానే ఆయన మనసు విలవిలలాడింది. తాను ఎంత దూరంలో ఉన్నప్పటికీ, ఆ వృద్ధుడి ఆకలి కేకలు ఆయనను కదిలించాయి. వెంటనే స్పందించిన సమ్మిగౌడ్, తన ఫౌండేషన్ సభ్యులను తక్షణమే ఆ వృద్ధుడి వద్దకు పంపించారు. ఒంటరిగా మిగిలిపోయిన బచ్చాల వెంకటయ్యకు కడుపు నిండా అన్నం పెట్టేందుకు బియ్యం మరియు నిత్యావసర సరుకులను అందజేశారు. బాధలో ఉన్న ఆ వృద్ధుడిని పరామర్శించి, "నేనున్నాను" అనే ధైర్యాన్ని, భరోసాను కల్పించి



మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు కె . అరుణ్, వెంకన్న భావోద్వేగంతో మాట్లాడుతూ, "జమలాపురం గ్రామానికి చెందిన అనేక నిరుపేద కుటుంబాలకు గతంలో కూడా సమ్మిగౌడ్ ఎన్నో సందర్భాల్లో దేవుడిలా వచ్చి సహాయం చేశారు. ఎవరి ఇంట్లో ఏ కష్టం వచ్చినా, ఆ కుటుంబానికి అండగా నిలవడం ఆయనకే చెల్లింది. ఇప్పుడు వృద్ధ దంపతులలో సుశీల మృతిచెందడంతో వెంకటయ్య ఒంటరిగా మిగిలిపోయారని తెలుసుకున్న వెంటనే సమ్మన్న స్పందించిన తీరు ప్రతి ఒక్కరినీ కదిలించింది. అతీతంగా పేదల కష్టాన్ని తన కష్టంగా భావిస్తూ సేవలందిస్తున్న సమ్మిగౌడ్ నిజంగా ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు" అని కొనియాడారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కే . అరుణ్, వెంకన్నలతో పాటు భాస్కర్, యాకుబ్, ప్రభాకర్, కళ్యాణ్, బాషా, మానెమ్మ, వెంకటమ్మ, సుశీల, ఎల్లమ్మ, పద్మ, వెంకటలక్ష్మి, మాధవి, క్రీస్తుమణి, శరణ్య, ప్రీతి, మానెమ్మ, సమ్మిగౌడ్ ఫౌండేషన్ సభ్యులు మరియు చిలువేరు సమ్మయ్య గౌడ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వృద్ధుడికి ధైర్యం చెప్పారు.



## ప్రాణాలు బలిగొంటున్న రహదారలు



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 23:** రామన్నపేట నుండి నిర్ణంలో లక్ష్మాపురం శోభనాద్రిపురం వేములకొండ శ్రీ మచ్చగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్టకి నిత్యం వందలాది వాహనాలు ద్విచక్ర వాహనాలు కార్లు లారీలు ప్రభుత్వ బస్సు తదితర వాహనాలు నిత్యం నడుస్తూ ఉంటాయి ఇక్కడ రామన్నపేటకు అత్యంత సమీపంగా ఉన్న గ్రామం నీర్నేముల రామన్నపేట నుండి నీర్నేముల వరకు ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయి అయితే నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో నిర్ణయంలో గ్రామ వాస్తవ్యులు కన్నబోయిన కృష్ణ లారీ ప్రమాదంలో మృతి చెందాడు ఆ మూలమలుపు వద్ద రోడ్డు ఆక్రమణకు గురైంది అక్కడ ఎలాంటి ప్రమాద హెచ్చరికలు లేకుండా ఉన్నది గతంలో అదే స్థానం వద్ద శానకొండ యాదగిరి ఆటో ఢీకొని మృత్యువాత పడ్డాడు ఇక్కడ నిత్యం రైతు కూలీలు వ్యవసాయదారులు ఉద్యోగస్తులు వ్యాపారవేత్తలు తిరుగుతున్నటువంటి రహదారి ఈ రహదారిలో రోడ్డు ఆక్రమణకు గురైంది రోడ్డు నానుకొని ఒక ఫీట్ దూరంలో వ్యవసాయాలు సాగు చేస్తున్నారు దీనిపై అధికారులు స్పందించాలి రోడ్డు ఆక్రమణకు గురైనప్పుడు నిమ్మకు నిలెత్తినట్టుగా అధికారులు ఉండడం సూచనియం ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే ఇవి గుర్తుకొస్తున్నాయి తర్వాత యధావిధిగా ఎవరి పనులు వారు చేసుకుంటున్నారు కానీ ఈ ప్రమాదాలకు అమాయక ప్రజలు బలవుతున్నారు ఆ కుటుంబానికి పెద్దదిక్కుని కోల్పోతున్నారు ఇలాంటి ప్రమాదాలను నివారించి ప్రజలకు రక్షణ కల్పించే విధంగా ప్రమాద హెచ్చరిక బోర్డులను సూచికలను ఏర్పాటు చేసి ఆక్రమణకు గురైనటువంటి రోడ్డు ఏదైతే ఉందో దానిని తిరిగి రోడ్డు వెడల్పు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రత్యేక సమగ్రసవరణ



**- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి నర్సంపేట రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే వివరణ (ఎస్ఐఆర్)కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నిర్వహించిన ఓటర్ జాబితా సమగ్ర సర్వేలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం లోని వివిధ గ్రామాల బి ఎల్ ఏ ల తో పాటు చిన్న కొర్పుల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చింతల వేణుగోపాల్ గౌడ్, గంగపురి చంద్రమౌళి గౌడ్,



కొయ్యడరాజు, ఆత్మకూరు శ్రీనివాస్ మాజీ సర్పంచ్, గుగులోత్ శ్రీనివాస్, సర్పంచ్ బానోత్ అనిత– బద్రు నాయక్, మరియు చిన్న కొర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లు పాల్గొన్నారు. భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి అనర్హులు జాబితాలో లేకుండా ఉండేందుకు జూన్ 25/ 2026 నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ నిర్వహిస్తుంది, ఎన్యూమరేషన్ ఫారం జూన్ 25 నుండి జూలై 24 2026 వరకు బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారం ను పంపిణీ చేస్తారు.ఓటర్లకు సంబంధించిన వివరాలను నింపుటకు సహాయం చేసి ఎన్యూమరేషన్ ను తీసుకుంటారు. ఫారంలో మీ పూర్వ ఫోటో, ప్రస్తుతం ఫోటోజత చేసి పుట్టిన తేదీ ఆధార్ నెంబరు ఫోన్



నెంబరు మీ తల్లిదండ్రుల యొక్క మరియు మీ భాగస్వామి యొక్క వివరాలను తెలపండి. 1) ఇంటింటి సర్వేగణన 25 /6 /2026 నుండి 24 /7 /2026 వరకు.2), ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ 31/ 7/ 2026.4) క్లైములు మరియు అభ్యంతరాల దాఖలు 31/ 7/ 2026 నుండి 30/ 8/2026 వరకు.4) నోటీసుదశ జారీ విచారణ ధ్రువీకరణగణన పత్రంపై నిర్ణయం మరియు క్లెయిమ్స్ అభ్యంతరాల పరిష్కారాలు ఇ ఆర్ డి లు ఏకకాలంలో పూర్తి చేయాలి .31/ 7/ 2026 నుండి 28/ 9 /2026 వరకు.5) తుది ఓటర్ల జాబితా ప్రచురణ 1/ 10/2026. పూర్తిచేసే విధంగా ట్రైలర్ ట్రైనింగ్ బండారు రమేష్ ద్వారా మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు సమావేశ పరిచి వివరాలను అందించడం జరిగింది.

## మొక్కలు నాటిన నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 23:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్ల సుపరిపాలన అనంతరం పురస్కరించుకొని మొక్కలు నాటడం జరిగింది అలాగే శ్యాం ప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓ బి సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కల రాజు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఈ దేశ ప్రధాని అయిన తర్వాతే అంత్యోదయ సిద్ధాంతం తో సబ్కా సాత్ సబ్కా విశ్వాస్ సబ్కా వికాస్ అనే విధానంతో ప్రతి చిట్టచివరి వ్యక్తికి ఆర్థిక అభివృద్ధి ఫలాలు అందాలనే లక్ష్యం తోటి పనిచేస్తున్న వ్యక్తి నరేంద్ర మోడీ అని మాట్లాడారు అనంతరం శ్యాంప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివస్ దినోత్సవం సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య మండల ఇంచార్జ్ కొరివి శంకర్ బిజెపి సీనియర్ నాయకులు ఏళ్ల సంజీవరెడ్డి రాపోలు స్వామి సిరిపురం ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్ మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ మండల ఉపాధ్యక్షుడు బట్టే రమేష్ అక్కెనపల్లి సైదులు పౌడాల లక్ష్మీ బడుగు యాదగిరి రాపోలు విశ్వనాథం ఏలే వెంకటనర్సు గజం సత్యనారాయ తుంగ శివ కొంగరీ వెంకటేశం గోషిక రథ తదితరులు పాల్గొన్నారు



## ఏబీవీపీ పిలుపుతో షాద్‌నగర్‌లో పాఠశాలల బంద్ విజయవంతం

**విద్యార్థుల సమస్యల పరిష్కారం వరకు పోరాటం కొనసాగుతుంది జిల్లా కన్వీనర్ దార పవన్ కళ్యాణ్**

**విద్యారంగంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి: ఏబీవీపీ డిమాండ్**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్ పిలుపు మేరకు షాద్‌నగర్ శాఖ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బంద్ విజయవంతంగా నిర్వహించబడింది. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఈ బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు విశేషంగా సహకరించారు.ఈ సందర్భంగా శంషాబాద్ జిల్లా కన్వీనర్ దార పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల పరిరక్షణ, నాణ్యమైన విద్య అందుబాటులోకి తీసుకురావడం కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడే విధానాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.షాద్‌నగర్ ప్రాంతంలోని పాఠశాలల బంద్‌కు సహకరించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలకు ఏబీవీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి సంతోష్, విజయ్, పవన్, కోమల్, సి. పవన్ సాయి, కృపాకర్, రాహుల్, భార్గవ్, ప్రశాంత్, శివతో పాటు ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనివాసులగూడలో హైమాస్ట్ లైట్ ప్రారంభోత్సవం

**- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో హైమాస్ట్ లైట్ ఏర్పాటు**



**తొలి అక్షరం/నందిగామ, జూన్ 23:** నందిగామ మండలం శ్రీనివాసులగూడ గ్రామంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. గ్రామంలో రాత్రి వేళల్లో మెరుగైన వెలుతురు అందించాలనే ఉద్దేశంతో ఈ హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవంలో శ్రీనివాసులగూడ సర్పంచ్ కుమ్మరి పద్మమ్మ కృష్ణయ్య,మొదల్లగూడ సర్పంచ్ అరుణ రాజు,మామిడిపల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి,ఈదులపల్లి సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్, శ్రీనివాసులగూడ మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి,మామిడిపల్లి మాజీ ఎంపిటిసి కాట్న మాదవి రవీందర్,ఉపసర్పంచులు మొదల్లగూడ విక్రమ్ రెడ్డి,మామిడిపల్లి రాజు,ఈదులపల్లి సంధ్య శేఖర్,మాజీ



# ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమం

**పాల్గొన్న టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**





**తొలిఅక్షరం/ నెక్కొండ జూన్ 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ప్రజా ప్రభుత్వం లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారద్యంలో పేదల సొంతింటి కల నెరవేర్చుతున్న ప్రజా ప్రభుత్వం అని మాది మాటలు చెప్పే ప్రభుత్వం కాదు, పేదల ఆకలి తీర్చే ప్రభుత్వం అని అన్నారు నెక్కొండ పట్టణానికి చెందిన ఓరుగంటి కోమల కట్టయ్య కి ఇందిరమ్మ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న నర్సంపేట నియోజకవర్గం టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,మండల అధ్యక్షులు లావుడియా తిరుమల్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు ,వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజేటి బిక్షపతి,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఈదునూరిసాయి కృష్ణ నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్,చల్లా శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రిటైర్డ్ కరెంటు ఏ ఈ చల్లారగోతం రెడ్డి,వార్డు సభ్యులు రామారపు శిరీష రాము, ముద్రబోయిన శ్రీకాంత్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గంధం సుజాత రాజు మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ షబ్బీర్ మహమ్మద్ అన్వర్ చల్లా పాపిరెడ్డి నేతుల సారంగపాణి వనం ఏకాంతం చల్లా కిషన్ రెడ్డి తాళ్లపల్లి భాస్కర్ ఇదునూరి ప్రభాకర్ బండారి వెంకటాద్రి కాలనీవాసులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 23:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన కన్నిబోయిన కిష్టయ్య మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కొంచెం మైత్రి మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేవానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షులు పోషబోయిన మల్లేశం ఇంద్రపాలనగరం సర్పంచ్ గద్దాసు విక్రం పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం వేమవరం సుధీర్ బాబు ఎండి ఆమీర్ ఎస్.కె చాంద్ విద్యాసాగర్ రెడ్డి నాయకులు జెట్టి శివప్రసాద్ యాదవ్ ఆవుల భగవంతు బొల్లం సతీష్ ఆవుల లక్ష్మీనారాయణ. చిన్న పాక రమేష్ ఆవుల శ్రీధర్ నోముల లింగస్వామి సాగర్ల వెంకన్న

# సమగ్ర ఓటర్ సర్వే సర్ ను పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాం

**జూన్ 25 నుండి జూలై 24 ఈ ప్రక్రియ కొనసాగుతుంది**

**గడపగడపకు వచ్చి బిఎల్వోలు ఇమ్యూనరేషన్ ఫామ్ అందజేస్తారు**

**ఒకే దేశం ఒకే ఓటు అన్న నినాదం అమలుపరుస్తూ ఓటర్ లిస్టు తయారు**

**సర్ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అన్ని పార్టీల నాయకులు**

**షాద్ నగర్ ఆర్టీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించిన ఆర్డీవో సరిత**

**కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, ఆరు మండలాలకు చెందిన ఎమ్మార్వోలు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** సమగ్ర ఓటర్ సర్వే సర్ లో భాగంగా మంగళవారం ఆర్టీవో కార్యాలయంలో అన్ని పార్టీలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహించారు షాద్నగర్ ఆర్డిఓ సరిత ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బోగస్ ఓట్లకు చెక్ పెట్టడంతో పాటు ఒకరికి ఒకచోట మాత్రమే ఓటు హక్కు ఉండేలా కేంద్రం చర్యలు తీసుకుంటుందని ఇందులో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ జాబితా ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిందని రాబోయే ఎన్నికలకు ఓటర్ జాబితాను పారదర్శకంగా తయారు చేసేందుకు నియోజకవర్గంలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆర్డీవో సరిత తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అనర్హులను తొలగించి అర్హులతో కూడిన కొత్త ఓటర్ జాబితా రూపొందించాలనీ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)కేంద్రం సిద్ధమైందని అయితే ఇందులో భాగంగా 2002 జరిగిన సమగ్ర సర్వే ఓటర్ జాబితాను ప్రామాణికంగా తీసుకొని ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ చేపడుతున్నామని ఈ ప్రక్రియ షాద్నగర్ నియోజకవర్గం లో జూన్ 25 వ తేదీ నుంచి ప్రారంభమై దాదాపు నెల రోజులపాటు జులై 25 వరకు ముగుస్తుందని తెలియజేశారు అయితే బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి పాత జాబితా ప్రకారం ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారని తెలియజేశారు. షాద్నగర్ నియోజకవర్గం లో దాదాపు మ్యాపింగ్ పూర్తి చేయడం జరిగిందని ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ నారాయణరెడ్డి జిల్లాలోని అధికారులతో ఇప్పటికే పలుమార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించారని అన్నారు ఈ ఈ నెల రోజుల్లో 100% ప్రక్రియ పూర్త చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలియజేశారు ఈ ప్రక్రియలో ఆధార్ భద్రతా పరిశీలన చిరునామాలు బయోమెట్రిక్ సరిచూసుకోవడం ఓటర్ల మ్యాప్ తయారీ వంటి కీలక దశలు చేపట్టనున్నామని బయో టాకింగ్ డిజిటల్ ఫారాలు ఫోటో లావిడేషన్ ద్వారా డేటా సేకరిస్తున్నామని నాణ్యమైన ఓటర్ డేటా బేస్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. **వందకు వందశాతం పూర్తయ్యేలా చర్యలు** ఈ సర్ ప్రక్రియ ఈనెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది తొలి విడతలో భాగంగా సిబ్బంది శిక్షణ జాబితా ముద్రణ వంటి కార్యక్రమాలు చేపట్టనున్నామని ఈ నెల 25వ తేదీ నుంచి జూలై 24 వరకు బూతు స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రత్యేక సర్వే చేపట్టనున్నారని ఈ కార్యక్రమంలో పోలింగ్ కేంద్రాలు హేతుబద్ధంగా చేపడతామని జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు ఏమైనా ఉంటే స్వీకరిస్తామని అన్నారు వచ్చిన దరఖాస్తులను సెప్టెంబర్ 28 లోపు పరిష్కరించి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా అధికారికంగా ప్రకటించనున్నామని తెలియజేశారు **ఎలాంటి గందరగోళం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం** ఈ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయితే ఎన్నికల నిర్వహణలో పారదర్శకత పెరుగుతుందని సమగ్ర మ్యాపింగ్ కారణంగా పోలింగ్ కేంద్రాల వద్ద ప్లానింగ్ సిబ్బంది నియామకం వాహనాల ఏర్పాటు వంటి మరింత సక్రమంగా చేసే అవకాశం ఉంటుందని అన్నారు 2022లో తల్లిదండ్రుల పేర్లు ఉంటే ప్రత్యేక రుజువులు పాటించాల్సిన అవసరం లేదు బిఎల్ఓ లకు అవసరమున్న డాక్యుమెంట్లు చూపాల్సి ఉంటుందనీ బిఎల్వోలు గడపగడపకు వెళ్లి వివరాలు సేకరించడంతోపాటు బయోటాకింగ్ ఫోటోలు ఆధార్ నమోదు చేస్తున్నారనీ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు కొత్తగా ఓటర్ నమోదు చేసుకోవడంతో పాటు ఓటింగ్ రోజున ఎలాంటి గందరగోళం లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. **ఏదైనా ఒకటి గుర్తింపు కార్డు సమర్పిస్తే సరిపోతుంది** మ్యాపింగ్ ఓటర్ నిర్ధారణ వంటి సమస్యలు ఉంటే 11 రకాల గుర్తింపు కార్డులో ఏదో ఒకటి సమర్పించాలని ఆధార్ కార్డు పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, పెన్షన్ కార్డులతో పాటు ఇతర గుర్తింపు కార్డులో ఏదైనా ఒకటి సమర్పించాల్సి ఉంటుందని ఆర్టీవో సరిత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, ఆరు మండలాలకు చెందిన ఎమ్మార్వోలు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాబర్ ఖాన్, రఘునాయక్, పురుషోత్తం రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ ఖదీర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ టు ఉప్పల్.. నూతన ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రారంభం!

**• నర్సింహులపేట, తొర్రూరు మీదుగా సర్వీస్..**

**జెండా ఊపిన ఎమ్మెల్యే మురళి నాయక్**



**తొలిఅక్షరం/మహబూబాబాద్ జూన్ 23:** మహబూబాబాద్ డిపో నుండి నర్సింహులపేట మీదుగా హైదరాబాద్ (ఉప్పల్) వరకు నూతన ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీస్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, రమేష్ సంయుక్తంగా ఈ నూతన బస్సు సర్వీస్‌కు జెండా ఊపి ప్రారంభించగా, ఈ కార్యక్రమం డిపో మేనేజర్ అధ్యక్షతన జరిగింది. ఈ బస్సు సర్వీస్ ప్రతిరోజూ ఉదయం 06:00 గంటలకు మహబూబాబాద్ డిపో నుండి బయలుదేరి పర్వతగిరి, జంగిలిగొండ క్రాస్ రోడ్, నర్సింహులపేట మరియు తొర్రూరు మీదుగా ఉదయం 11:00 గంటలకు ఉప్పల్ చేరుకుంటుంది. తిరిగి మధ్యాహ్నం 12:00 గంటలకు ఉప్పల్ నుండి బయలుదేరి రాత్రి 07:00 గంటలకు మహబూబాబాద్ డిపోకు చేరుకుంటుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మరియు డిపో మేనేజర్ మాట్లాడుతూ.. పర్వతగిరి, జంగిలిగొండ, నర్సింహులపేట, తొర్రూరు పరిసర ప్రాంతాల ప్రజలకు, హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులకు ఈ ఎక్స్‌ప్రెస్ సర్వీస్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రయాణికులు మరియు నియోజకవర్గ ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కరెంట్ షాక్‌తో రైతు జంగయ్య మృతి



**తొలి అక్షరం/ఫరూక్ నగర్, జూన్ 23:** ఫరూక్‌నగర్ మండలంలోని కాంసానపల్లి గ్రామానికి చెందిన రైతు జంగయ్య (45) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. గ్రామస్థుల వివరాల ప్రకారం, తన పొలంలోని మోటార్ పనిచేయకపోవడంతో కారణం తెలుసుకునేందుకు జంగయ్య సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ చేసే ప్రయత్నం చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలింది. తీవ్రంగా గాయపడిన జంగయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

# వ్యవసాయంలో నూతన సాంకేతికతలు అందిపుచ్చుకోవాలి

**జిల్లేడు చౌదరి గూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్**

**నాణ్యమైన విత్తనాలతోనే రైతులకు అధిక దిగుబడులు**

**వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లేడు చౌదరిగూడ మండల రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమం**




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా బలోపేతం కావచ్చని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లేడు చౌదరిగూడ మండల రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాల ప్రాధాన్యం, శాస్త్రీయ సాగు విధానాలు, పంటల నిర్వహణపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన విత్తనాలు అందుబాటులోకి తీసుకొస్తోందని తెలిపారు. రైతులు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని సాగు చేయాలని సూచించారు. వరి సాగులో అధిక దిగుబడులు ఇచ్చే బీపీటీ5204, తెలంగాణ సోనా, హెచ్ఎంటీ సోనా, కేఎన్ఎం1638, కేఎన్ఎం7715, డబ్ల్యూజీఎల్44, జై శ్రీరామ్ వంటి వంగడాల గురించి రైతులకు వివరించారు. అలాగే నీటి వినియోగాన్ని తగ్గించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై కూడా అవగాహన కల్పించారు. నానో యూరియా వినియోగం వల్ల ఎరువుల ఖర్చు తగ్గడంతో పాటు పంటల ఎదుగుదల మెరుగుపడి అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారులు రైతులకు వివరించారు. ధృవీకరించిన విత్తనాలనే కొనుగోలు చేసి, వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి, తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీడీఓ హన్మంత్ రెడ్డి, ఎస్ఐ విజయ్, చౌదరిగూడెం సర్పంచ్ శ్వేతా చంద్రబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటనర్సింహా రెడ్డి, మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ఉప సర్పంచ్ అజాహార్ అలీ, మాజీ సర్పంచ్‌లు సలీం, యాదయ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎరువుల దుకాణాల యజమానులు, రైతులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ చేనేత సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

**- అధ్యక్షులుగా ఇస్నగారి రామస్వామి ఏకగ్రీవం**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 23:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం జరిపిన చేనేత సహకార సంఘం ఎన్నికలలో భాగంగా నేడు షాద్ నగర్ చేనేత సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి ఎల్.నాగులు ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా ఇస్నగారి రామస్వామి ఉపాధ్యక్షులుగా అంకం ఆంజనేయులు, కార్యదర్శిగా చెన్న బాలరాజు, కోశాధికారిగా అద్దెల్లరాజు, డైరెక్టర్లుగా ఇంజమూరి నర్సింలు, ఇస్నగారి బాలాజీ, ఉడుతశేఖర్, ఇస్నగారి బాలమణి, ఇస్నగారి అన్నపూర్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## “ఆకాశం ఏడవలేదు... హైదరాబాద్ గుండెనే కరిగిపోయింది“



వాన కురిసింది...
కానీ అది మేఘాల నుంచి జారిన నీరు కాదు,
కాలం దాచుకున్న కన్నీటి బొట్టు.

బాలానగర్ వీధుల్లో నిలిచింది నీరు కాదు,
నడవలేని జనజీవనపు నిశ్శబ్దం.

బేగంపేట్‌లో తడిసింది రోడ్డు కాదు,
ప్రతిసారీ మునిగిపోతున్న ఆశల పటం.

నల్లకుంటలో నిండింది చెరువు కాదు,
సమాధానం దొరకని ప్రశ్నల సముద్రం.

చాదర్‌ఘాట్‌లో ప్రవహించింది వరద కాదు,
దశాబ్దాలుగా వినిపిస్తున్న హామీల శవయాత్ర.

మలక్‌పేట్, అఫ్జల్‌గంజ్, దిల్‌సుఖ్‌నగర్,
మూసారాంబాగ్, టోలిచౌకి,
మెహదీపట్నం...

ప్రతి ప్రాంతం ఒక కవితే...
ప్రతి వీధి ఒక గాయం...
ప్రతి గాయం వెనుక ఒక మనిషి కథ.

మూసీ ఒడ్డున నిలబడి
ఆకాశం నగరాన్ని అడిగింది...

“నీ భవనాలు ఆకాశాన్ని
తాకుతున్నాయి...
కానీ నీ మనసు ఎందుకు ఇంకా
ముంపులోనే ఉంది?“

ఆ ప్రశ్నకు
హైదరాబాద్ సమాధానం చెప్పలేదు.

ఎందుకంటే...
వాన పడిన ప్రతిసారీ
నగరం మాట్లాడదు...
కేవలం ఏడుస్తుంది.

ఆ కన్నీటి ప్రతిబింబంలో
కనిపించేది వరద కాదు,
మన నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం.
అందుకే...
చినుకులు కురవలేదు...
ఆకాశం తన బాధను హైదరాబాద్‌పై
కవితగా రాసింది.
ఆ కవితలో అక్షరాలు లేవు...
కానీ ప్రతి నీటి బొట్టులో
ఒక నగర హృదయవేదన ఉంది.

– రచన:
తాదూరి సంపత్
సీనియర్ రిపోర్టర్



# మల్కాజ్‌గిరిలో ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు

- వేలాదిగా కేసులు,భారీగా జరిమానాలు
- ఓవర్‌లోడింగ్, యూనిఫాం లేకపోవడంపై కొరడా ఝుళిపించిన పోలీసులు
- కమిషనర్ బి.సుమతి ఆదేశాలతో ముమ్మరంగా తనిఖీలు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్23:** రోడ్డు భద్రతను పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు (జోన్–1,జోన్–2 పరిధిలో) భారీ ఎత్తున ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్) చేపట్టారు.మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీసీపీ–1, డీసీపీ–11ల ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ తనిఖీలు నిర్వహించారు.ఈ డ్రైవ్‌లో కమిషనరేట్ పరిధిలోని అన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఏసీపీలు,ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిబ్బంది చురుగ్గా పాల్గొన్నారు. ముఖ్యంగా ఓవర్‌లోడింగ్, వాహనాలకు ప్రమాదకరంగా అదనపు ప్రొజెక్షన్లు అమర్చడం, అనధికారిక పైలటింగ్, డ్రైవర్లు/కండక్టర్లు యూనిఫాం ధరించకపోవడం వంటి ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించి కొరడా ఝుళిపించారు.

### నమోదైన కేసులు – జరిమానాల వివరాలు:

ఈ ప్రత్యేక తనిఖీల్లో వేలాది వాహనాలను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారీగా కేసులు నమోదు చేశారు. ఆ వివరాలు కింది విధంగా ఉన్నాయి:1. ఉల్లంఘన రకం: ఓవర్‌లోడింగ్ (పరిమితికి మించి లోడ్) నమోదైన కేసులు: 479విధించిన జరిమానా (రూపాయల్లో): రూ. 47,9002.ఉల్లంఘన రకం: ఎక్స్‌ట్రా ప్రొజెక్షన్లు (అదనపు అమరికలు)నమోదైన కేసులు: 206విధించిన జరిమానా (రూపాయల్లో): రూ.30,5003.ఉల్లంఘన రకం: అనధికారిక పైలటింగ్ నమోదైన కేసులు: 367విధించిన జరిమానా (రూపాయల్లో): రూ. 36,7004. ఉల్లంఘన రకం: యూనిఫాం ధరించకపోవడంనమోదైన కేసులు: 1,764విధించిన జరిమానా (రూపాయల్లో): రూ. 1,76,400

Malkajgiri Commissionerate
Special Drive Cases on Overloading in goods vehicles, Extra projections,Piloting & W/o Uniform on Dt: 23-06-2026.

| SI. No. | Police Station | Over loading Cases | | Extra projections | | Piloting Cases | | W/o Uniform | | Total | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Imposed Cases | Imposed Amount | Imposed Cases | Imposed Amount | Imposed Cases | Imposed Amount | Imposed Cases | Imposed Amount | Imposed Cases | Imposed Amount |
| 1 | Malkajgiri Tr PS | 49 | 4900 | 2 | 1100 | 38 | 3800 | 87 | 8700 | 176 | 18500 |
| 2 | Gopalpuram Tr PS | 79 | 7900 | 15 | 1500 | 32 | 3200 | 161 | 16100 | 287 | 28700 |
| 3 | Jawaharnagar Tr PS | 19 | 1900 | 2 | 200 | 25 | 2500 | 118 | 11800 | 164 | 16400 |
| 4 | Trimulgherry Tr PS | 60 | 6000 | 15 | 2400 | 29 | 2900 | 124 | 12400 | 228 | 23700 |
| 5 | Alwal Tr PS | 49 | 4900 | 32 | 6800 | 36 | 3600 | 219 | 21900 | 336 | 37200 |
| 6 | Begumpet Tr PS | 99 | 9900 | 18 | 1800 | 27 | 2700 | 520 | 52000 | 664 | 66400 |
| | Traffic Zone-I | 355 | 35500 | 84 | 13800 | 187 | 18700 | 1229 | 122900 | 1855 | 190900 |
| 1 | LB Nagar Tr PS | 20 | 2000 | 37 | 3700 | 41 | 4100 | 130 | 13000 | 228 | 22800 |
| 2 | Vanasthalipuram Tr PS | 13 | 1300 | 23 | 6800 | 40 | 4000 | 78 | 7800 | 154 | 19900 |
| 3 | Uppal Tr PS | 48 | 4800 | 52 | 5200 | 52 | 5200 | 173 | 17300 | 325 | 32500 |
| 4 | Kushaiguda Tr PS | 23 | 2300 | 2 | 200 | 17 | 1700 | 51 | 5100 | 93 | 9300 |
| 5 | Ghatkesar Tr PS | 20 | 2000 | 8 | 800 | 30 | 3000 | 103 | 10300 | 161 | 16100 |
| | Traffic Zone-II | 124 | 12400 | 122 | 16700 | 180 | 18000 | 535 | 53500 | 961 | 100600 |
| | Grand Total (I&II) | 479 | 47900 | 206 | 30500 | 367 | 36700 | 1764 | 176400 | 2816 | 291500 |

Sections:
Overloading in goods vehicles & Extra projections (S 184, 422/177)
Piloting with Driver (S 125/177)
W/o Uniform (S 177(4))

### ప్రధాన కూడళ్లలో ముమ్మర తనిఖీలు:

కమిషనరేట్ పరిధిలోని జాతీయ రహదారులు, ప్రధాన కూడళ్లు, పాఠశాలల పరిసర ప్రాంతాలు, వాణిజ్య సముదాయాలు, రవాణా కారిడార్లలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి ఈ తనిఖీలు చేపట్టాయి. సరుకు రవాణా,ప్రయాణీకుల వాహనాల్లో పరిమితికి మించి లోడింగ్ చేయడం వల్ల వాహనాల నియంత్రణ తప్పి రోడ్డు ప్రమాదాలు జరిగే ముప్పు తీవ్రంగా పెరుగుతుంది.అలాగే, ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా పైలటింగ్ చేయడం వల్ల సాధారణ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. రవాణా వాహనాల డ్రైవర్లు, కండక్టర్లు తప్పనిసరిగా నిర్దేశిత యూనిఫాం ధరించాలి.ఇది వారి గుర్తింపునకు,జవాబుదారీతనానికి ఎంతో ముఖ్యం. వాహన యజమానులు, డ్రైవర్లు అందరూ ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు స్పష్టం చేశారు. రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీస్ విభాగం వెల్లడించింది.

## చైర్మన్ నరేందర్ రెడ్డిని సన్మానించిన ఆర్ఎంపీపీఎంపీ టౌన్ సంఘం ప్రతినిధులు..



**తొలి అక్షరం/కరీంనగర్ జూన్ 23:** ఆర్ఎంపీపీఎంపీ టౌన్ అధ్యక్షుడు ఎండి లియాకత్, ప్రధాన కార్యదర్శి టి. శంకర్, కోశాధికారి డి. ప్రభాకర్ శ్రీ (సుదా)లు మంగళవారం చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీపీఎంపీ వైద్యుల సమస్యలు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల ప్రాధాన్యత వంటి పలు అంశాలపై చర్చించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆర్ఎంపీపీఎంపీ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. అలాగే వైద్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. చైర్మన్ నరేందర్ రెడ్డి సంఘం ప్రతినిధుల అభిప్రాయాలను ఆసక్తిగా విని, ప్రజా ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు.అనంతరం సంఘం నాయకులు చైర్మన్‌ను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో సాగగా, పరస్పర సహకారంతో ప్రజా సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో సంఘానికి చెందిన పలువురు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు బిగ్ షాక్



**రామడుగు సర్పంచ్, ఉపసర్పంచ్, 7గురు వార్డు సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక**

**కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ నాయకులు, రామడుగు సర్పంచ్ మహమ్మద్ మోయిూజ్**

**రేవంత్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్‌లో చేరాం**

**- రామడుగు సర్పంచ్ మోయిూజ్**

**రామడుగు గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ**



**తొలి అక్షరం/రామడుగు జూన్ 23:** రామడుగు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ మోయిూజ్‌తో పాటు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు, ఉపసర్పంచ్ పెందోట రాజ్ కుమార్, ఏడుగురు వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నేడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కరీంనగర్ పట్టణంలోని తన నివాసంలో నేడు రాముడు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. **సంక్షేమ పథకాలకు ఆకర్షితులమయ్యాం – సర్పంచ్ మోయిూజ్** ఈ సందర్భంగా సర్పంచ్ మహమ్మద్ మోయిూజ్, ఉప సర్పంచ్ రాజ్ కుమార్, వార్డు సభ్యులు మాట్లాడుతూ... “కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇల్లు, తెల్ల రేషన్ కార్డులతో పేదలకు సన్న బియ్యం పంపిణీ, మహాలక్ష్మి, గృహజ్యోతి లాంటి ఎన్నో సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులమయ్యాం. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించి, వారితో కలిసి నడవాలని నిర్ణయించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది“ అని పేర్కొన్నారు. **గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం – ఎమ్మెల్యే సత్యం** కాంగ్రెస్ పార్టీలో చేరిన రామడుగు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, రామడుగు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని గ్రామానికి తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గ్రామ వార్డు సభ్యులు, ఎండి ఆరీఫ్, వెంకటేష్, సిరికొండ సాయి తేజ, వెంకటేష్, యాగం రవి, అనిల్ తో పాటు దాదాపు 50 మంది గ్రామస్థాయి బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినారు.

# సచిన్ రికార్డుకు ఎసరు పెట్టిన జో రూట్

ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ జో రూట్ టెస్ట్ క్రికెట్ లో సరికొత్త హిస్టరీ క్రియేట్ చేశాడు. లండన్ నైట్‌క్లబ్ వివాదం వల్ల బెన్ స్టోక్స్ టీమ్‌కు దూరం అవ్వడంతో జో రూట్ మళ్లీ కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్నాడు. ఓవల్ మైదానంలో న్యూజిలాండ్‌తో జరిగిన సెండ్ టెస్ట్ మ్యాచ్ లో కెప్టెన్సీ ప్రెజర్ ఉన్నప్పటికీ రూట్ బ్యాటింగ్‌లో రెచ్చిపోయాడు. ఈ మ్యాచ్ లో 46, 77 రన్స్ స్కోర్ చేయడం ద్వారా టెస్ట్ క్రికెట్ హిస్టరీలోనే సచిన్ టెండూల్కర్ తర్వాత 14,000 రన్స్ మార్కును దాటిన రెండో బ్యాటర్‌గా రికార్డ్ క్రియేట్ చేశాడు. దీంతో క్రికెట్ ప్రపంచంలో ఇప్పుడు ఒకే ఒక ఇంట్రెస్టింగ్ డిస్కషన్ నడుస్తోంది. సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 15,921 రన్స్ ఆల్ టైమ్ రికార్డును జో రూట్ బ్రేక్ చేయగలడా, అసలు ఆ రేర్ మైలురాయిని ఎప్పుడు అందుకుంటాడు అనే క్వశ్చన్ హాట్ టాపిక్‌గా మారింది. సచిన్ టెండూల్కర్ 2013 లో రిటైర్ అయినప్పుడు అతని 15,921 రన్స్ రికార్డ్ ఎవరూ బ్రేక్ చేయలేరని అందరూ అనుకున్నారు. అలిస్టర్ కుక్, విరాట్ కోహ్లీ, స్టీవ్ స్మిత్ లాంటి స్టార్స్ ట్రై చేసినా సచిన్ రికార్డుకు చాలా దూరంలోనే ఆగిపోయారు. ఒకప్పుడు ఈ రేసులో లేని జో రూట్, 2021 సంవత్సరం నుంచి తన ఆటతీరును కంప్లీట్‌గా మార్చేశాడు. 2021 లో అతను ఏకంగా 61 యావరేజ్‌తో 1,708 రన్స్ చేసి తన కెరీర్ లోనే బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఆ తర్వాత నుంచి రూట్ సెంచరీల కన్వర్షన్ రేట్ డబుల్ అయింది. కెరీర్ ఫస్ట్



ఫేజ్ లో ప్రతీ 6 మ్యాచులకు ఒక సెంచరీ కొట్టిన రూట్, లాస్ట్ ఐదేళ్లలో ప్రతీ 3.5 మ్యాచులకే ఒక సెంచరీ బాదుతున్నాడు. ఈ మైండ్ బ్లోయింగ్ కన్సిస్టెన్సీ వల్లే సచిన్ రికార్డును రూట్ బ్రేక్ చేయడం ఇంపాజిబుల్ కాదు, అది కేవలం టైమ్ ఫ్యాక్టర్ మాత్రమే అని అనలిస్టులు చెప్తున్నారు. ఓవల్ టెస్ట్ ముగిసేసరికి జో రూట్ కెరీర్ టోటల్ 14,075 రన్స్ కు చేరింది. సచిన్ టెండూల్కర్ ఆల్ టైమ్ రికార్డును బ్రేక్ చేయాలంటే రూట్ ఇంకా 1,846 రన్స్ చేయాల్సి ఉంటుంది. రూట్ ఉన్న ప్రెజెంట్ ఫామ్ ప్రకారం చూస్తే మరో 25 టెస్ట్ మ్యాచ్‌లు లేదా 42 ఇన్నింగ్స్ ఆడితే ఈ రన్స్ ఈజీగా వచ్చేస్తాయి. అయితే ఇంగ్లాండ్ రాబోయే క్రికెట్ షెడ్యూల్ మునుపటి కంటే కాస్త తక్కువగా ఉంది. న్యూజిలాండ్ సిరీస్ తర్వాత ఆగస్టులో పాకిస్తాన్‌తో హోమ్ సిరీస్, ఆ తర్వాత సౌతాఫ్రికా టూర్ ఉన్నాయి. ఇక 2027 లో బంగ్లాదేశ్ సిరీస్, ఆస్ట్రేలియాతో 150వ యానివర్సరీ చారిత్రాత్మక టెస్ట్, ఆపై ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ ఉన్నాయి. ఈ లెక్కన చూస్తే ప్రెజెంట్ డబ్ల్యూటీసీ సైకిల్ ముగిసేసరికి రూట్ సచిన్ రికార్డును దాటడం కష్టమే కావచ్చు. ప్రస్తుత ప్రొజెక్ట్ ప్రకారం, జో రూట్ ఈ వరల్డ్ రికార్డును బ్రేక్ చేసే గోల్డెన్ ఛాన్స్ 2028 స్టార్టింగ్‌లో జరిగే ఇండియా టూర్ లో వచ్చే అవకాశం ఉంది. అప్పటికి రూట్ ఏజ్ 38 ఇయర్స్ కి చేరుకుంటుంది. సచిన్ టెండూల్కర్ తన లాస్ట్ టెస్ట్ మ్యాచ్ ఆడిన ముంబైలోని వాంఖడే స్టేడియంలోనే జో రూట్ ఈ ఆల్ టైమ్ రికార్డును బ్రేక్ చేస్తే క్రికెట్ హిస్టరీలోనే అది ఒక బిగ్గెస్ట్ పోయెటిక్ మూమెంట్ అవుతుంది. వయసు పైబడుతున్నా రూట్ ఫిట్‌నెస్, డ్యూరబిలిటీ అద్భుతంగా ఉన్నాయి. ఒకప్పుడు ఇంపాజిబుల్ అనుకున్న సచిన్ రికార్డు పర్వతాన్ని జో రూట్ తన ప్రతీ ఇన్నింగ్స్ తో కరిగిస్తూ సంచలనం సృష్టిస్తున్నాడు.

# తీవ్ర భావోద్వేగానికి గురైన వైభవ్ సూర్యవంశీ



ఇండియా క్రికెట్ హిస్టరీలో సరికొత్త సంచలనం సృష్టిస్తున్న 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ ఇంటర్నేషనల్ కెరీర్ లో బిగ్గెస్ట్ మైలురాయిని అందుకున్నాడు. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు వెళ్లే సీనియర్ టీ20 స్క్వాడ్‌కు అజిత్ అగార్కర్ సెలెక్షన్ కమిటీ వైభవ్‌ను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. జూన్ 26 నుంచి ఐర్లాండ్ సిరీస్ స్టార్ట్ అవ్వబోతుండగా, హోటల్ రూమ్‌లో వైభవ్‌కు టీమిండియా అఫీషియల్ జెర్సీని అందజేశారు. దీనికి సంబంధించిన ఎమోషనల్ వీడియోను బీసీసీఐ తన అఫీషియల్ హ్యాండిల్‌లో షేర్ చేసింది. టీమ్ ప్రసిద్ధ త్రోడౌన్ స్పెషలిస్ట్ రఘు స్వయంగా వైభవ్ రూమ్‌కు వెళ్లి కిట్ బాక్స్ ఇచ్చాడు. రఘును చూడగానే వైభవ్ ఎంతో వినయంగా అతని పాదాలకు నమస్కరించి బ్లెస్సింగ్స్ తీసుకోవడం ఫ్యాన్స్ మనసులను గెలుచుకుంది. జెర్సీని చేతిలోకి తీసుకున్న తర్వాత వైభవ్ సూర్యవంశీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. "నిజంగా ఈ అనుభూతిని చెప్పడానికి మాటలు రావడం లేదు. ఏ కల కోసమైతే నేను ఫస్ట్ డే బ్యాట్ పట్టుకుని ప్రాక్టీస్ కోసం క్రికెట్ గ్రౌండ్‌కు వెళ్లానో, ఆ డ్రీమ్ ఈరోజు నెరవేరింది. నా లైఫ్ లో మోస్ట్ ఇంపార్టెంట్ స్టెప్ కంప్లీట్ అయింది. ఇది ఒక కలలా అనిపిస్తోంది. ఆ బ్లూ టీషర్ట్ పై నా పేరు చూడగానే ముఖంలో నవ్వు ఆపుకోలేకపోయా. కొన్నిసార్లు మనం అస్సలు ఊహించని అద్భుతాలు మన లైఫ్ లో జరుగుతాయి,

# గాయంతో టీ20 జట్టు నుంచి నితీశ్ ఔట్..!



ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌కు ముందు టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తర్వాత ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి తొడ కండరాల గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. కాగా, నితీశ్ స్థానంలో యువ ప్లేయర్ సూర్యాంశ్ షెడ్జెను బీసీసీఐ మంగళవారం జట్టులోకి ఎంపిక చేసింది. జూన్ 26, 28 తేదీల్లో ఐర్లాండ్‌తో , జులై 1 నుంచి ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. అఫ్ఘానిస్థాన్‌తో వన్డే సిరీస్ ముగిసింది. భారత జట్టు త్వరలో ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో తలపడనుంది. ఇందులో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో టీమిండియా బరిలోకి దిగనుంది. జూన్ 26, జూన్ 28 తేదీల్లో ఐర్లాండ్ వేదికగా ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇప్పటికే బీసీసీఐ.. టీమిండియా జట్టును ఎంపిక చేసింది. కానీ మ్యాచ్‌లకు మూడు రోజుల ముందు టీమిండియాకు షాక్ తగిలింది. ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి గాయం కారణంగా ఈ సిరీస్‌లకు దూరమయ్యాడు. ఇప్పటికే మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి టీ20 జట్టు నుంచి వైదొలగగా.. తాజాగా తొడ కండరాల గాయం కారణంగా ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లతో టీ20 సిరీస్‌కు అతడు అందుబాటులో ఉండడని బీసీసీఐ తెలిపింది. దీంతో ఈ సిరీస్‌లుకు నితీశ్ ప్లేసులో బీసీసీఐ సూర్యాంశ్ షెడ్జెను ఎంపిక చేసింది. ఈ మేరకు అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. అఫ్ఘాన్‌తో వన్డే సిరీస్‌లో ఆడుతూ.. నితీశ్ రెడ్డి గాయపడ్డాడు. నిజానికి నితీశ్‌కు చిన్నదెబ్బే తగిలిందని అంతా భావించారు. కానీ ఎమ్మారైలో అసలు విషయం తెలిసింది. తొడ కండరాలకు గాయమైందని.. అతడు కోలుకునేందుకు నాలుగు వారాల టైమ్ పడుతుందని సమాచారం. ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లకు భారత జట్టు ఇదే: శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కృష్ణ, సూర్యాంశ్ షెడ్జె.

# పద్మశ్రీ అవార్డు అందుకున్న రోహిత్ శర్మ



టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ దేశ నాలుగో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును అందుకున్నాడు. మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అవార్డుల పురస్కార కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అత్యున్నత పురస్కారాన్ని హిట్ మ్యాన్ స్వీకరించాడు. ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువు కేంద్ర మంత్రులు, ప్రముఖులు, అవార్డు గ్రహీతలు హాజరయ్యారు. రోహిత్ శర్మ కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్యంగా రోహిత్ శర్మ అవార్డు స్వీకరించే క్రమంలో అతని సతీమణి రితికా సజ్దే సంతోషం వ్యక్తం చేస్తూ కనిపించారు. క్రికెట్‌లో దేశానికి అందించిన సేవలు గానూ రోహిత్ శర్మను ఈ అవార్డు వరించింది. క్రీడా అత్యున్నత పురస్కారమైన ఖేల్ రత్న అవార్డును కూడా రోహిత్ శర్మ ఇప్పటికే అందుకున్న సంగతి తెలిసిందే. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నాడు.

ఇటీవల అఫ్గానిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ మెరుగైన ప్రదర్శన చేశాడు. తొలి మ్యాచ్‌లో విఫలమైనా తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో సత్తా చాటాడు. ఇంగ్లండ్ పర్యటనలో జరిగే వన్డే సిరీస్‌తో రోహిత్ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు అవార్డులు దక్కాయి. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించగా.. ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు దక్కింది. తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది.

## వరల్డ్ నెంబర్ వన్ బౌలర్‌గా

# శ్రీచరణి



భారత స్పిన్నర్, తెలుగు తేజం శ్రీచరణి చరిత్ర సృష్టించింది. వరల్డ్ నెంబర్ వన్ టీ20 బౌలర్‌గా నిలిచింది. ఈ ఘనతను అందుకున్న తొలి తెలుగు మహిళా క్రికెటర్‌గా శ్రీచరణి గుర్తింపు పొందింది. ఐసీసీ తాజాగా విడుదల చేసిన మహిళల టీ20 ర్యాంకింగ్స్‌లో శ్రీచరణి అగ్రస్థానాన్ని అందుకుంది. ఇంగ్లండ్ స్పిన్నర్ లిన్సే స్మిత్‌ను అధిగమించి ఈ ఫీట్ సాధించింది. ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026లో మూడు మ్యాచ్‌లు ఆడిన శ్రీచరణి 10 వికెట్లు పడగొట్టింది. గతేడాది జూన్ 28న ఇంగ్లండ్‌తో మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అడుగుపెట్టిన శ్రీచరణి.. అనతికాలంలోనే వరల్డ్ నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. గతేడాది జరిగిన వన్డే ప్రపంచకప్‌లో శ్రీచరణి 14 వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. భారత సీనియర్ స్పిన్నర్ దీప్తి శర్మ మూడు స్థానాలు దిగజారి 8వ ర్యాంకులో నిలిచింది. పాకిస్థాన్‌పై ఐదు వికెట్ల ఘనత సాధించినా.. దీప్తి శర్మ టాప్-5 ప్లేస్ కోల్పోయింది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచిన శ్రీచరణిని ఏపీ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. సోషల్ మీడియా వేదికగా శ్రీచరణిపై ప్రశంసల జల్లు కురిపించారు. గతేడాదే శ్రీచరణితో మాట్లాడానని, క్రికెట్‌లోకి అడుగుపెట్టిన తొలినాళ్లలో తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి ఆమె చెప్పిన విషయాలు ఇంకా గుర్తున్నాయని తెలిపారు. ప్రతిభ, పట్టుదల, కఠోర శ్రమ ఉంటే.. ప్రతిఫలం తప్పక లభిస్తుందని చెప్పడానికి శ్రీచరణి నిదర్శనమన్నారు. యావత్ రాష్ట్రం శ్రీచరణిని చూసి గర్విస్తోందని, మరిన్ని రికార్డులు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మహిళల టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్, నెదర్లాండ్స్‌పై భారీ విజయాలు సాధించిన భారత్.. సౌతాఫ్రికా చేతిలో ఓటమిపాలైంది. భారత జట్టు తమ తదుపరి మ్యాచ్‌లను బంగ్లాదేశ్‌తో పాటు పటిష్టమైన ఆస్ట్రేలియాలతో ఆడాల్సి ఉంది. భారత్ సెమీస్ చేరాలంటే.. పటిష్టమైన ఆస్ట్రేలియాను భారత మహిళల జట్టు ఓడించాలి. లేదంటే సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. జూన్ 25న బంగ్లాదేశ్‌తో, జూన్ 28న ఆస్ట్రేలియాతో భారత తమ చివరి లీగ్ మ్యాచ్‌లను ఆడనుంది.

# యశస్వి జైస్వాల్‌పై కన్నేసిన ముంబై ఇండియన్స్



ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు తమ జట్లను బలోపేతం చేయడంపై ఫ్రాంచైజీలు దృష్టిసారించాయి. ప్లేయర్స్ ట్రేడింగ్ విండో ఓపెన్ కావడంతో ఫ్రాంచైజీలు తమకు కావాల్సిన ఆటగాళ్ల కోసం బేరసారాలు మొదలుపెట్టాయి. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ ప్లేయర్ స్వాప్ డీల్‌ను పూర్తి చేసుకున్నాయి. లక్నో సూపర్ జెయింట్స్ మాజీ కెప్టెన్ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి రీఎంట్రీ ఇవ్వగా.. అందుకు ప్రతీగా కుల్దీప్ యాదవ్ లక్నో టీమ్‌లోకి వెళ్లిపోయాడు. ఈ స్వాప్ డీల్ విషయాన్ని ఐపీఎల్ నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఈ స్వాప్ డీల్ నేపథ్యంలో మరో బిగ్ డీల్ గురించి సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చ జరుగుతోంది. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై ముంబై ఇండియన్స్ కన్నేసినట్లు తెలుస్తోంది. ముంబై ఇండియన్స్‌ను వీడేందుకు సిద్ధమైన హార్దిక్ పాండ్యా కోసం రాజస్థాన్ రాయల్స్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ప్లేయర్ ట్రేడ్ విండో ద్వారా హార్దిక్ పాండ్యాను తీసుకునేందుకు ముంబై ఇండియన్స్‌ను రాజస్థాన్ రాయల్స్ సంప్రదించినట్లు ఓ క్రికెట్ వెబ్‌సైట్ పేర్కొంది. అయితే ఇదు అదునుగా భావించిన ముంబై ఇండియన్స్.. హార్దిక్ పాండ్యాకు బదులుగా యశస్వి జైస్వాల్‌ను ఇవ్వాలని కండిషన్ పెట్టినట్లు తెలుస్తోంది. యశస్వి జైస్వాల్‌ను అడగడంతో రాజస్థాన్ రాయల్స్ పునరాలోచనలో పడినట్లు సమాచారం. మరోవైపు యశస్వి జైస్వాల్ కూడా రాజస్థాన్ రాయల్స్ జట్టును వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్‌తో యశస్వి జైస్వాల్ అనవసర ఒత్తిడికి గురవుతున్నాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అంతేకాకుండా వైభవ్ సూర్యవంశీ ధాటికి యశస్వి జైస్వాల్‌కు తగిన గుర్తింపు కూడా దక్కడం లేదు. ఈ క్రమంలోనే వీలైనంత త్వరగా రాజస్థాన్ రాయల్స్‌ను యశస్వి జైస్వాల్ వీడాలని వీరేంద్ర సెహ్వాగ్, అంబటి రాయుడు వంటి మాజీ క్రికెటర్లు సూచించారు. ముంబై ఇండియన్స్‌లోకి వెళ్లే అవకాశం వస్తే యశస్వి జైస్వాల్ కళ్లు మూసుకొని వెళ్తాడని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టుకే ఆడే యశస్వి జైస్వాల్.. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌లో చేరితే అతని విలువు రెట్టింపు కానుంది. రోహిత్ శర్మ కెరీర్ చివరి దశలో ఉండగా.. హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ జట్టును వీడేందుకు సిద్ధం కావడంతో కొత్త సూపర్ స్టార్‌ను తయారు చేయడంపై ముంబై ఇండియన్స్ ఫోకస్ పెట్టినట్లు అర్థమవుతోంది. ఈ క్రమంలోనే జైస్వాల్‌కు ముంబై ఇండియన్స్ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడున్న యువ ఆటగాళ్లలో యశస్వి జైస్వాల్‌కు మాత్రమే మూడు ఫార్మాట్లు ఆడగలిగే సత్తా ఉంది.

# మా ఇంటి బంగారాన్ని అభినందించిన మెగాస్టార్



స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం విడుదలైన తర్వాత మంచి స్పందనను అందుకుంటోంది. దర్శకుడు రాజ్ నిడిమోరుతో వివాహం అనంతరం సమంత నటించిన తొలి సినిమా కావడంతో ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. జూన్ 19న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి వసూళ్లను నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో మెగాస్టార్ చిరంజీవి చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సమంత, రాజ్ నిడిమోరు దంపతులతో పాటు దర్శకురాలు నందిని రెడ్డి, చిత్ర యూనిట్ సభ్యులను తన నివాసానికి ఆహ్వానించిన ఆయన, సినిమా విజయంపై శుభాకాంక్షలు తెలిపారు. సినిమా చూసిన అనంతరం చిరంజీవి తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, మా ఇంటి బంగారం చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఉమ్మడి కుటుంబం నేపథ్యంలో యాక్షన్, భావోద్వేగాలను అందంగా మేళవిస్తూ దర్శకురాలు నందిని రెడ్డి తనదైన శైలిలో వినోదాత్మకంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు అని పేర్కొన్నారు. అలాగే సమంత నటనను ప్రత్యేకంగా ప్రశంసించిన ఆయన, సమంత నటన అద్భుతంగా ఉంది. ముఖ్యంగా చీరకట్టులో ఆమె చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇటువంటి మహిళా ప్రాధాన్య చిత్రాలు తెలుగు సినీ పరిశ్రమకు అవసరం. ఈ విజయానికి సమంత, నందిని రెడ్డి, రాజ్ మరియు మొత్తం చిత్ర బృందానికి హృదయపూర్వక అభినందనలు అని తెలిపారు. మరోవైపు జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆహ్వానిస్తున్న సమంత, రాజ్ దంపతులకు ప్రత్యేక అభినందనలు అని ఆయన పేర్కొన్నారు. చిరంజీవి సతీమణి సురేఖ సమంత దంపతులకు కొత్త బట్టలు పెట్టి ఆశీర్వదించారు. ఈ కామెంట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారితీసింది. ముఖ్యంగా 'కొత్త అధ్యాయం' అనే పదం అభిమానుల దృష్టిని ఆకర్షించింది. దీనిపై సోషల్ మీడియాలో పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. సమంత ప్రగ్నెన్సీ విషయంలో చిరు ఈ కామెంట్ చేశారా అని పలువురు ముచ్చటించుకుంటున్నారు. ఇక జూన్ 19న విడుదలైన 'మా ఇంటి బంగారం' మొదటి రోజునుంచే ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను అందుకుంది. ముఖ్యంగా సమంత నటన, భావోద్వేగ సన్నివేశాలు, కుటుంబ నేపథ్యం, యాక్షన్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# పెద్ది తరవాత బుచ్చిబాబులో మార్పు

## కొత్త సినిమా కోసం వేగం పెంచాలని నిర్ణయం




టాలీవుడ్‌లో దర్శకుడు బుచ్చిబాబు సాన గురించి మాట్లాడినప్పుడు ముందుగా గుర్తుకొచ్చేది ఆయన కథలపై చూపించే నిబద్ధత. ఒక సినిమా పూర్తయిన వెంటనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించే దర్శకుల కంటే, కథను పూర్తిగా సిద్ధం చేసి, ప్రతి అంశాన్ని పక్కాగా మలిచిన తర్వాతే సెట్స్‌పైకి తీసుకెళ్లే దర్శకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అయితే ఇప్పుడు బుచ్చిబాబు తన పని విధానంలో కీలకమైన మార్పుకు సిద్ధమవుతున్నారనే చర్చ ఇండస్ట్రీలో జోరుగా సాగుతోంది. 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా అద్భుతమైన అరంగేట్రం చేసిన బుచ్చిబాబు తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్నారు. అయితే ఆ సినిమా తర్వాత వెంటనే కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించకుండా, తన రెండో చిత్రానికి అవసరమైన కథ, పాత్రలు, ప్రీ-ప్రొడక్షన్ పనులపై చాలా సమయం కేటాయించారు. దీంతో 'ఉప్పెన' తర్వాత ఆయన తదుపరి చిత్రం కోసం అభిమానులు, సినీ పరిశ్రమ దాదాపు కొన్ని సంవత్సరాలు ఎదురుచూడాల్సి వచ్చింది. చివరకు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కిన 'పెద్ది' ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. 'పెద్ది' విజయం బుచ్చిబాబు కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలిచింది. గ్రామీణ నేపథ్యం, భావోద్వేగాలతో కూడిన కథనం, పాత్రల రూపకల్పన, విజువల్ ట్రీట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఆయన కథ చెప్పే తీరు, భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించే విధానానికి విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభించాయి. గతంతో పోలిస్తే చాలా తక్కువ సమయంలోనే తన తదుపరి సినిమాను ప్రకటించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం టాలీవుడ్‌లో పోటీ తీవ్రంగా పెరిగింది. ఒక దర్శకుడు వరుస విజయాలను కొనసాగించాలంటే తక్కువ వ్యవధిలోనే కొత్త ప్రాజెక్ట్‌లను ప్రకటించడం కూడా కీలకంగా మారింది. ఈ విషయాన్ని బుచ్చిబాబు కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది. అందుకే ఈసారి కథా రచన, ప్రీ-ప్రొడక్షన్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి తదుపరి సినిమాను త్వరగా పట్టాలెక్కించాలని ఆయన భావిస్తున్నారని సమాచారం.

# వరుస సినిమాల తో ప్రభాస్ బిజీ



ఇండియన్ సినిమా బిగ్గెస్ట్ సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందిన ప్రభాస్ ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నాడు. 'బాహుబలి' తర్వాత ఆయన క్రేజ్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించగా, ప్రతి సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. అయితే ఈ ఏడాది విడుదలైన 'రాజా సాబ్' సినిమా మాత్రం అభిమానులు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. ఇదిలా ఉంటే, దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ'పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. మొదట ఈ చిత్రాన్ని 2026 చివర్లో విడుదల చేయాలని భావించినప్పటికీ, ప్రస్తుతం ఈ సినిమా విడుదల వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం 'ఫౌజీ' 2027లో విడుదలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని టాక్ వినిపిస్తోంది. అయితే ఇదే ఇప్పుడు ప్రభాస్ అభిమానులకు మరింత ఆనందాన్ని కలిగిస్తోంది. ఎందుకంటే 2027లో ప్రభాస్ నుంచి ఏకంగా మూడు భారీ ప్రాజెక్టులు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అందులో మొదటిగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న 'స్పిరిట్' ఉంది. ఈ చిత్రంలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నాడనే ప్రచారం ఇప్పటికే అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. మరోవైపు 'బాహుబలి' ప్రపంచాన్ని మరోసారి తెరపైకి తీసుకొచ్చే యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' కూడా 2027లో విడుదల కానున్నట్లు తెలుస్తోంది. 'బాహుబలి' ఫ్రాంచైజీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ ప్రాజెక్ట్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో 'ఫౌజీ' కూడా అదే ఏడాదిలో విడుదలైతే, ప్రభాస్ అభిమానులకు ఒకే ఏడాదిలో మూడు భారీ ట్రీట్స్ ,ఒచినట్లవుతుంది. దీంతో 2027ను ఇప్పటికే అభిమానులు 'ప్రభాస్ నామ సంవత్సరం'గా అభివర్ణిస్తున్నారు. భిన్నమైన కథలు, భారీ స్థాయి నిర్మాణ విలువలు, పాన్ ఇండియా మార్కెట్‌లో ప్రభాస్‌కు ఉన్న క్రేజ్ దృష్ట్యా ఈ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# హీరోయిన్లను గౌరవంగా చూపించడంలో లోటు ఉంది



మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా గడుపుతోంది. ఇటీవల 'ఓ రోమియో', 'ఓదెల-2' వంటి చిత్రాలతో అలరించిన తమన్నా... స్పెషల్ సాంగ్స్‌లోనూ మాస్ స్టెప్పులతో ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' అనే క్రేజీ యాక్షన్ అడ్వెంచర్ మూవీలో నటిస్తోంది. దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో, బాలాజీ టెలిఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సునీల్ గ్రోవర్, శ్వేతా తివారీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్టు 26న గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే, తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తమన్నా సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీపై చేసిన కొన్ని బోల్డ్ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్లను కేవలం గ్లామర్ బొమ్మలుగా చూసే విధానం తనకు అస్సలు నచ్చలేదని తమన్నా చాలా ఓపెన్‌గా చెప్పింది. సౌత్ ఇండస్ట్రీలో పురుషాధిక్యత ఎక్కువగా కనిపిస్తుంటుందని, హీరోయిన్లను స్క్రీన్‌పై గౌరవప్రదంగా చూపించే విషయంలో అక్కడ కొంత లోటు కనిపిస్తోందంటూ తన మనసులోని అసంతృప్తిని బయటపెట్టింది. భారతీయ సినిమాల్లో కమర్షియల్ ఎలిమెంట్స్ అయిన పాటలు, డ్యాన్సులకు చాలా ప్రాధాన్యత ఉంటుందని... ఈ విషయాన్ని తాను కెరీర్ ప్రారంభంలోనే గ్రహించానని తమన్నా తెలిపింది. బాలీవుడ్‌లో కేవలం యాక్టింగ్ మాత్రమే చేసే హీరోయిన్లు కొందరైతే, గ్లామర్ పాత్రలకే పరిమితమయ్యే వాళ్లు మరికొందరు ఉంటారని విశ్లేషించింది. కానీ, కేవలం ఒకే యాంగిల్‌కు పరిమితం కాకుండా... అటు గ్లామర్ చూపిస్తూనే, ఇటు నటనకు స్కోప్ ఉన్న పాత్రలు చేయగలిగిన వారే ఇండస్ట్రీలో సూపర్ స్టార్లుగా ఎదుగుతారని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.




# విజయ్‌ను అన్ ఫాలో చేసిన త్రిష

కొన్ని నెలలుగా సోషల్ మీడియాలో విజయ్- త్రిష పేర్లు వైరలైన విషయం తెలిసిందే. వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వీరిద్దరూ విడిపోయారని ప్రచారం జరుగుతోంది. జూన్ 22న విజయ్ పుట్టినరోజు కావడంతో సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. విజయ్ సీఎం అయ్యాక తొలి పుట్టినరోజు కావడంతో త్రిష విషెస్ కోసం అందరూ ఎదురుచూశారు. ప్రతి సంవత్సరం ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపే త్రిష మాత్రం ఈసారి ఎలాంటి పోస్ట్ పెట్టకపోవడంతో నెట్టింట కొత్త చర్చ ప్రారంభమైంది. కొన్నేళ్లుగా విజయ్ పుట్టినరోజున ఆయనతో కలిసి దిగిన అరుదైన ఫొటోలను త్రిష పంచుకునే వారు. కానీ, ఈసారి ఆమె మౌనంగా ఉండడంతో పాటు.. ఇన్‌స్టాగ్రామ్‌లో విజయ్‌ను అన్‌ఫాలో చేశారు. దీంతో ఈ అంశంపై నెట్టింట చర్చ జరుగుతోంది.

# వారసత్వం ఉన్నా...కష్టపడితేనే ఫలితం

## ప్రేక్షకులు ఊరికే ఆదరిస్తానుకోరాదు -నటుడు రామ్ చరణ్



సినిమా నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ.. ప్రేక్షకులు ఎప్పుడూ నటుడి నటను చూసే ఆదరిస్తారని రామ్ చరణ్ అన్నారు. తాజాగా ఆయన 'రిపబ్లిక్ సమ్మిట్'లో పాల్గొని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బిజినెస్ భాషలో చెప్పాలంటే.. 'పెద్ది' సినిమా తన కెరీర్‌కు బెస్ట్ 'స్టార్టప్' లాంటిదని వెల్లడించారు. నా చిన్నప్పుడు దర్శకులు, నిర్మాతలు 'మీ నాన్న కంటే బాగా చేయాలి' అని చెప్పినప్పుడు బాధ్యతగా అనిపించేది. నేను ఆ ఒత్తిడిని పెద్దగా పట్టించుకోలేదు. మా నాన్న ఇంట్లో సరదాగా ఉంటారు. మా డైనింగ్ టేబుల్ మీద సినిమా చర్చలు, స్టార్డమ్ ముచ్చట్లు ఎప్పుడూ రానిచ్చేవారు కాదు. సినిమా నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి రావడం వల్ల త్వరగా ఒక మంచి వేదిక దొరుకుతుందనేది నిజమే.. కానీ, ప్రేక్షకులు మనల్ని ఎవరి వారసుడు అని చూడరు.. మొదటి సినిమా తర్వాత కేవలం మన కష్టం, నిజాయతీ మాత్రమే చూస్తారు. నా 15 ఏళ్ల కెరీర్‌లో ఆయన నాకు ఎప్పుడూ నటన పరంగా ఫీడ్‌బ్యాక్ ఇవ్వలేదు. నన్ను వేలు పట్టి నడిపించలేదు. కానీ క్రమశిక్షణ విషయంలో ఆయనే నాకు స్ఫూర్తి అని చెప్పారు. ఓటీటీల ట్రెండ్ గురించి మాట్లాడుతూ.. థియేటర్లు, ఓటీటీలు రెండూ ఒకదానికొకటి సాయం చేసుకుంటూ ముందుకు సాగాలి. 'ఆర్ఆర్ఆర్' థియేటర్లలో విడుదలైన తర్వాత నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చింది. దానివల్ల పాశ్చాత్య దేశాల ప్రజలకు కూడా సినిమా చేరి, ఆస్కార్ నామినేషన్ వరకు వెళ్లేలా క్రేజ్ పెరిగింది. భారతదేశంలో ఇప్పటికీ ఒక కుటుంబానికి అత్యంత తక్కువ ఖర్చుతో దొరికే వినోదం సినిమానే. థియేటర్లలో పాప్‌కార్న్ ధరలు కాస్త తగ్గితే ఇంకా బాగుంటుంది. సినిమా అనేది ఓ భావోద్వేగం.. అది ఎప్పటికీ అలానే ఉంటుంది. దేశభక్తి కథలకు ఎప్పుడూ ప్రాధాన్యతనివ్వాలి. ఒక సినిమా రూ.500 కోట్లు లేదా రూ.800 కోట్లు వసూలు చేస్తోందంటే, దానర్థం దేశంలోని ప్రజలు ఆ కథను తమ సొంత కథగా భావించి ఆదరిస్తున్నారనే. దేశాన్ని ఏకం చేసే ఇలాంటి సినిమాలు రావడం గొప్ప విషయం' అని రామ్ చరణ్ తెలిపారు.